# దారులన్నీ పల్లెలకే..

**హైదరాబాద్, జనవరి 11 (అక్షరం న్యూస్)**

సంక్రాంతి వచ్చిందంటే సందడే సందడి. పండుగ సంబురాలను సొంతూరులో జరుపుకోవడానికి పట్నం వాసులు పల్లె బాట పట్టారు. వరుస సెలవులు రావడంతో ఉద్యోగులు, పిల్లలు అందరూ ఊర్లకు పయనమయ్యారు. బారులు తీరిన బస్సులు.. కిక్కిరిసిన ప్రయాణికులతో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు జనంతో నిండిపోయాయి. మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ (ఎంజీబీఎస్), జూబ్లీ బస్‌స్టేషన్(జేబీఎస)లలో అడుగు తీస్తే అడుగుపెట్టలేని పరిస్థితి కనిపిస్తోంది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు కూడా జనంతో కిక్కిరిసిపోతున్నాయి. ఇక ప్రైవేటు వాహనాలు, సొంత వాహనాల్లో పల్లెలకు పోయే ప్రయాణికులతో నగర శివార్లలోని రోడ్లన్నీ రద్దీగా మారాయి. ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి ప్రాంతాల నుంచి టీజీఎసఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడుపుతోంది. పండుగ పేరిట ఆర్టీసీ బస్సుల్లో 50% చార్జీలు పెంచడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆయా బస్‌స్టేషన్లకు చేరుకోవడానికి హైదరాబాద్ వాసులు మెట్రో రైళ్లను ఆశ్రయించడంతో.. వాటిల్లోనూ ప్రయాణికుల రద్దీ రోజువారీ కంటే రెట్టింపుగా కనిపిస్తోంది. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే దారుల్లో వాహనాలు పెద్ద ఎత్తున బారులు తీరడంతో అక్కడక్కడ ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. శనివారం హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–65) కార్లతో కిక్కిరిసింది. నిమిషానికి సగటున 75–80 కార్లు వెళ్లాయి. జాతీయ రహదారిపై ఒక పాయింట్ వద్ద నిల్చొని పరిలించగా.. ఈ కార్ల ప్రవాహం లెక్క తేలింది. హైదరాబాద్–విజయవాడ రహదారిలో ఉన్న పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు, కీసర టోల్ ప్లాజాల వద్ద వేలాది వాహనాలు బారులు తీరాయి. ఒక్కోటోల్ ప్లాజాలో సగటున 16 గేట్లు ఉంటే.. వాటిలో 10కి పైగా విజయవాడ రహదారికి వెళ్లే వాహనాలను అనుమతించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ మీదుగా రెండు రోజుల్లో లక్షా 50 వేల వాహనాలు వెళ్లినట్లు టోల్‌గేట్ ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. ఒక్క శనివారం రోజే 90,000 వాహనాల్లో ఏపీవైపు ప్రజలు వెళ్లారు. బీబీనగర్ మండలం గూడూరు, జోగుళాంబ గద్వాల జిల్లాలోని పుల్లూరు, మెదక్ జిల్లా తూప్రాన్ టోల్‌ప్లాజాల వద్దా భారీగా వాహనాల రద్దీ కనిపించింది.

32 కిలోమీటర్ల ప్రయాణానికి 3 గంటలు

పెద్దఅంబర్‌పేట నుంచి చౌటుప్పల్ వరకు 32 కిలోమీటర్ల మార్గంలో ప్రయాణానికి మూడు గంటల సమయం పట్టిందని ఓ ప్రయాణికుడు వాపోయారు. అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనాలు నెమ్మదించాయి. ట్రాఫిక్ సాఫీగా సాగేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు స్వయంగా రంగంలోకి దిగి ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పర్యవేక్షించారు. చౌటుప్పల్, సూర్యాపేట పట్టణంలో ఎన్‌హెచ్–65పై ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నందున ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. గత ఏడాదితో పోల్చితే ఏపీ వైపు వెళ్లే వాహనాల సంఖ్య 30% పెరిగినట్లు పోలీసు అధికారులు పేర్కొన్నారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుం డా పకడ్బందీ ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా సికింద్రాబాద్ పరిసరాల నుంచి చర్లపల్లి టెర్మినల్‌కు వెళ్లి వచ్చేందుకు ఆర్టీసీ 146 సీటీ బస్సులను నడుపుతోంది. ఇక పండుగ కోసం రెండు నెలల ముందుగానే రైళ్లలో వెళ్లడానికి రిజర్వేషన్ కోసం ప్రయత్నిస్తే దొరకకపోవడంతో ప్రయాణికులకు అవస్థ లు తప్పడం లేదు. మరోవైపు.. నిబంధనలు ఉల్లంఘి స్తూ తిరుగు తున్న 250కిపైగా ప్రైవేటు బస్సులు, ఇత ర వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ తెలిపారు.

ప్రత్యామ్నాయ మార్గాలు ఇవే..

హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ అంతకంతకూ పెరుగుతుండడంతో పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలంటూ సూచనలు చేశారు. ముఖ్యంగా విజయవాడ, గుంటూరు వైపు వెళ్లే వాహనాలు ఎన్‌హెచ్–65పై పెద్ద అంబర్‌పేట వద్ద ఓఆర్‌ఆర్ ఎగ్జిట్–11 నుంచి చౌటుప్పల్, చిట్యాల మీదుగా వెళ్తుంటాయి. రద్దీ నేపథ్యంలో విజయవాడవైపు వెళ్లే వాహనాలు ఔటర్ రింగ్ రోడ్డు ఘట్‌కేసర్ ఎగ్జిట్–9 నుంచి భువనగిరి, వలిగొండ, రామన్నపేట మీదుగా చిట్యాల చేరుకోవాలని, గుంటూరు వైపు వెళ్లే వాహనాలు బొంగుళూరు ఎగ్జిట్–12 నుంచి ఇబ్రహీంపట్నం, మాల్, దేవరకొండ, నాగార్జున్‌సాగర్ మీదుగా గుంటూరు చేరుకోవాలంటూ ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు.

# కొండపోచమ్మ జలాశయంలో ఐదుగురు యువకుల దుర్మరణం

ఇద్దరు కుమారులు ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్ గ్యార ధనుశ్(19), టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతూ.. కుటుంబ ఫొటోగ్రఫీ వ్యాపారంలో సాయం చేస్తున్న గ్యార లోహిత్(17), బన్సీలాల్‌పేటకు చెందిన చీకట్ల కిషన్–సుమలతల ఏకైక కుమారుడు చీకట్ల దినేశ్(17), అత్తాపూర్ జనప్రియ కాలనీకి చెందిన అనిత చిన్న కుమారుడు సాహెల్ దీపక్ సుతార్(19), ఖైరతాబాద్ చింతల్‌బస్తీకి చెందిన ఉప్పల కోటేశ్–స్వప్నలకు చిన్న కుమారుడు ఉప్పల జతిన్(17), ముషీరాబాద్ రాంనగర్‌కు చెందిన కొమారి మృగాంక్, ముషీరాబాద్ హ్యారీకాలనీలో నివసించే మహ్మద్ ఇబ్రహీం శనివారం ఉదయం 9 గంటల సమయంలో.. కొండపోచమ్మ దేవాలయానికి వెళ్తున్నట్లు ఇళ్లలో చెప్పి ద్విచక్ర వాహనాలపై బయలుదేరారు.

మధ్యాహ్నం 12 గంటల సమయానికి మర్కుక్ మండల కేంద్రంలోని కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్‌కు చేరుకున్నారు. సేఫ్టీవాల్ దాటి లోనికి వెళ్లిన వీరంతా.. మధ్యాహ్నం 12.30 సమయంలో సరదాగా నీళ్లలో దిగి సెల్ఫీలు దిగాలనుకున్నారు. మృగాంక్, ఇబ్రహీం గట్టునే ఉండగా.. మిగతావారు నీళ్లలోకి దిగారు. కాసేపటికే ఒకరితర్వాత ఒకరు నీటిలో జారిపడి, గల్లంతయ్యారు. గట్టున ఉన్న ఇద్దరూ "హెల్ప్.. హెల్ప్.." అంటూ అరిచారు. డయల్–100కు ఫోన్‌చేసి, పోలీసులకు సమాచారం అందించారు. నీటిలో మునిగిపోతున్న సాహెల్ కూడా 20 నిమిషాల పాటు.. "హెల్ప్.. హెల్ప్" అంటూ అరుస్తూనే ఉన్నా.. రిజర్వాయర్ లోపల ఉండడంతో ఎవరూ వినలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని, గాలింపు చేపట్టారు. సమాచారం అందుకున్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, గజ్వేల్ ఏసీపీ కె.పురుషోత్తంరెడ్డి, సిద్దిపేట ఏసీపీ మధు హుటాహుటిన ఘటనాస్థలికి వచ్చి, 20 మంది గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలను చేపట్టారు. దాదాపు ఏడు గంటల పాటు గాలింపు కొనసాగింది. ఓ దశలో బోట్‌ను తెప్పించి, గాలించారు. సాయంత్రం 5.30 సమయంలో దినేశ్ మృతదేహాన్ని వెలికి తీశారు. ఆ తర్వాత రెండు గంటల వ్యవధిలో మిగతా నాలుగు మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు. మృతుల కుటుంబీకుల రోదనలతో కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్, గజ్వేల్ ఆస్పత్రి మార్మోగిపోయాయి. నూనుగు మీసాల వయసున్న చిన్నారులు తిరిగిరాని లోకాలకు చేరుకోవడంతో.. బంధుమిత్రులు కన్నీరుమున్నీరయ్యారు.

అంతా నిరుపేదలే..

మృతిచెందిన ఐదుగురు యువకులు అంతా నిరుపేదలే. ముగ్గురు మినహా.. మిగతా వారంతా స్విగ్గీ, మెకానిక్ వంటి చిన్నచిన్న పనులు చేస్తూ.. కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటున్నారు. ధనుష్, లోహిత్‌ల తండ్రి నర్సింగరావు ఫొటోగ్రాఫర్. లోహిత్ ఇంజనీరింగ్ చేస్తున్నా.. తన అన్న ధనుష్, తండ్రికి ఫొటోగ్రఫీలో సహకరించేవాడు. ఇద్దరు కుమారులు చనిపోవడంతో.. ఆ కుటుంబాన్ని ఓదార్చడం ఎవరితరం కావడం లేదు. పాలిటెక్నిక్ డిప్లొమా చేస్తున్న ఉప్పల జతిన్ తండ్రి కోటేశ్ ఆటోడ్రైవర్. "ఉదయం 7 గంటలకు నా చేతి పాలు తాగి బయలుదేరిన బిడ్డ" అంటూ జతిన్ తల్లి స్వప్న కన్నీరుమున్నీరవుతున్నారు. సాహెల్‌కు తండ్రి లేకపోవడంతో.. తల్లి వంటపని చేస్తూ, పిల్లలను పోషిస్తున్నారు. సికింద్రాబాద్ చాచానెహ్రూనగర్‌కు చెందిన కిషన్, సుమలత కుమారుడు దినేశ్ డిప్లొమా చదువుతున్నాడు. కిషన్ డ్రైవర్‌గా.. సుమలత ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు. టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలోనే లోహిత్, దినేశ్ మిత్రులయ్యారు.

నాలుగేళ్లలో ముప్పై మంది

నాలుగేళ్లలో కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్ 30 మందిని కబళించింది. 2020 మే 29న అప్పటి సీఎం కేసీఆర్ ఈ రిజర్వాయర్‌ను ప్రారంభించగా.. మొదట్లో బండ్‌పైకి సందర్శకులను అనుమతించేవారు. ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు జారిపడడంతో.. రెండు ర్యాంపులను మూసివేసి, అనుమతిని నిరాకరించారు. దీంతో సందర్శకులు ర్యాంపుల మీదుగా కాకుండా.. కాలి నడకన బండ్‌పైకి వెళ్తున్నారు. ఇదే అదనుగా.. రిజర్వాయర్‌లోకి దిగడం, ఈతకొట్టడం, చేపలను పట్టడం, నీళ్లలో కాళ్లుపెట్టి కూర్చుని, ముచ్చట్లు పెట్టడం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదవశాత్తు జారిపడి, ఈత రాక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఆత్మహత్యలకు కూడా ఈ రిజర్వాయర్ అడ్డాగా మారుతోంది. ఇంత జరుగుతున్నా.. అధికారులు భద్రతను గాలికొదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా ఐదుగురు యువకులు మృతిచెందిన నేపథ్యంలో.. రిజర్వాయర్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ దిగ్భ్రాంతి

కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్ ప్రమాదం గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం సమాచారం అందినప్పటి నుంచి ఎప్పటికప్పుడు జిల్లా అధికారులతో ఫోన్‌లో పరిస్థితిని సమీక్షించారు. సీఎం ఆదేశాలతో సిద్దిపేట పోలీసు కమిషనర్‌తోపాటు.. జిల్లా యంత్రాంగం అంతా ఘటనాస్థలికి చేరుకుని, గాలింపు చర్యలను పర్యవేక్షించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి రిజర్వాయర్ వద్ద మృతుల కుటుంబాలను పరామర్శించారు.

# సుంకిశాల ఘటన.. తప్పును ఒప్పుకున్నట్టేనా

కూలి రూ. 80 కోట్ల ప్రజాధనానికి నష్టం వాటిల్లిందన్నారు. హైదరాబాద్‌లో పెరుగుతున్న తాగునీటి అవసరాలు తీర్చే సంకల్పానికి గండిపడిందన్నారు. నిర్మాణ లోపం బయట పడుతుందనే భయంతోనే కమిటీ నివేదికను బహిర్గతం చేయడానికి కాంగ్రెస్ సర్కారు జంకుతోందన్నారు. సమాచారాన్ని దాచడం అంటే జరిగిన తప్పును ఒప్పుకున్నట్టే అని అన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేఘా సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని దుమ్మెత్తిపోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించారని మండిపడ్డారు. తన జేబు సంస్థగా మార్చుకుని ఢిల్లీ పెద్దల ధనదాహాన్ని తీర్చేందుకు పావుగా వాడుకుంటున్నారని వ్యాఖ్యలు చేశారు.బ్లాక్‌లిస్టులో పెట్టాల్సిన మేఘా సంస్థకు, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి రూ.4,350 కోట్ల కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కేక్ కోసినట్టు చెరిసగం పంచిపెట్టి భారీ కుంభకోణానికి తెరతీశారని ఆరోపించారు. ఇప్పటికైనా సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను మానుకోవాలని, సుంకిశాల ఘటనపై ప్రభుత్వం చేపట్టిన విచారణ నివేదికను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.కాగా.. నల్లగొండ జిల్లా సుంకిశాల వద్ద చేపట్టిన జలమండలి పనుల్లో ఒక్కసారిగా రిటెయినింగ్ వాల్ కుప్పకూలిన విషయం తెలిసిందే. నాగార్జున సాగర్ జలాశయానికి ఆనుకుని నిర్మిస్తున్న సుంకిశాల ప్రాజెక్టు టన్నెల్ గేటు, ఇన్‌టేక్ వెల్ రక్షణ గోడ గతేడాది కుప్పకూలింది. భారీ శబ్దంతో రిటెయినింగ్ వాల్ కూలింది. అయితే ఆ సమయంలో కార్మికులు ఎవరూ లేకపోవంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ఘటనపై ఇంజనీర్ల కమిటీతో విచారణ జరిపిన వాటర్ బోర్డు.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్మాణ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సుంకిశాల ప్రాజెక్టు సైడ్ వాల్ (రక్షణ గోడ) కూలిపోయిన ప్రమాద ఘటనకు పూర్తి బాధ్యత తమదేనని నిర్మాణ సంస్థ వాటర్ బోర్డుకు తెలిపింది. దీనికి నిర్మాణ సంస్థ మూడు పేజీలతో కూడిన వివరణ లేఖను వాటర్ బోర్డుకు అందజేసింది. అయితే ఘటనకు కారణమైన మేఘా ఇంజినీరింగ్ కంపెనీపై చర్యలు తీసుకోకుండా కాపాడుకుంటూ వస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలనే కమిటీ రిపోర్ట్‌ను ప్రభుత్వం రహస్యంగా ఉంచింది. ఈ ఘటనపై విజిలెన్స్ విచారణ జరిపిన ప్రభుత్వం ఆ నివేదికను బయటపెట్టడం లేదు. దీనిపైనే సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# కేసీఆర్ ప్రభుత్వ దోపిడీపై చర్యలు

ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు.త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అథారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్‌లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఆ తర్వాతే మంత్రివర్గ విస్తరణ

అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు. వచ్చే 20 ఏండ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని హైకమాండ్ గట్టి వార్నింగ్ ఇచ్చిందని తెలిపారు. ఈ నెల చివరి నాటికి పార్టీలో అన్ని కమిటీలను నియమిస్తామని తెలిపారు. కార్పోరేషన్ పదవుల భర్తీ నెలలోపు అయిపోతుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు.

అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

## అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుపై

# అధ్యయనం చేయాలి

సెంటర్ (ఐసిసిసి)లో ఆవిష్కరించారు. అనంతరం ఉన్నతాధికారులతో పాలసీపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపల పూర్తిగా అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్తు తీగలతో పాటు వివిధ రకాల కేబుల్స్ కూడా అండర్ గ్రౌండ్‌లో ఉండేలా వివిధ ప్రత్యామ్నాయాలను పరిశీలించాలన్నారు.

అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ద్వారా విద్యుత్ నష్టాలను తగ్గించడంతో పాటు చౌర్యం అరికట్టవచ్చు అని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలను కూడా అధిగమించవచ్చని సీఎం రేవంత్ వివరించారు.

**వచ్చే వేసవికి ముందస్తు ప్రణాళిక..**

వచ్చే వేసవిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో గతేడాది మార్చిలో రాష్ట్రంలో పీక్ డిమాండ్ 15,623 మెగావాట్లకు చేరుకోగా, ఈసారి 16,877 మెగావాట్లకు చేరుకుంటుందని అధికారులు సీఎం రేవంత్‌కు వివరించారు.

ఈ నేపథ్యంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ అంచనా ప్రకారం ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. వ్యవసాయం, గృహావసరాలకు మార్చి నెలలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని అందుకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు.

సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు

గిరిజనులు, ఆదివాసీ గూడేలలో ఉచితంగా సోలార్ పవర్, సోలార్ పంపుసెట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అటవీశాఖ, గిరిజన సంక్షేమ శాఖతోపాటు సంబంధిత శాఖలతో సమావేశమై వీలైనంత త్వరగా పూర్తి నివేదిక సిద్ధం చేయాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న కంపెనీలను ఆహ్వానించి వాటికి ఏ విధంగా పనులు అప్పగించాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఆర్థిక, విద్యుత్, ఇంధన శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల బాట..

పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. కీలక పథకాలకు నిధుల కొరత లేకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ఇప్పటికే రైతు భరోసా కోసం రూ.8 వేల 6 వందల కోట్లను సిద్ధం చేసింది సర్కార్. జనవరి 26 నుంచి రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు జమ కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. జనవరి 26 నుంచి భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సాయం అందజేయనున్నారు. దీని ద్వారా దాదాపు 12 లక్షల మంది భూమిలేని వ్యవసాయ కూలీలకు లబ్ది చేకూరనుంది.

వీటితో పాటు జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి నిర్ణయం తీసుకుంది రేవంత్ సర్కార్. గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం రాష్ట్రంలో అనేక మంది పేదలు ఎదురు చూపులు చూస్తున్న పరిస్థితి. వారి కోరిక నెరవేరేలా జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్‌కు సీఎం సూచనలు చేశారు. "జనవరి 26 తర్వాత జిల్లాల పర్యటనకు వస్తా.. ఆకస్మిక తనిఖీలు చేస్తాను" అంటూ అధికారులు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు.

## నా ఉద్దేశం అదికాదు..

# తప్పుగా అనుకోవద్దు

తెలిసిందే. దీంతో దిల్ రాజు తెలంగాణ వాళ్లను అవమానించేలా మాట్లాడారంటూ పలువురు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తాను చేసిన వ్యాఖ్యలపై దిల్‌రాజు స్పందిస్తూ.. శనివారం వీడియోను విడుదల చేశారు. "నిజామాబాద్ పట్టణంలో "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా ఈవెంట్ చేశాం. మన దగ్గర సినిమా ఈవెంట్స్ పెద్దగా జరగవు. అప్పట్లో "ఫిదా" సక్సెస్ మీట్ పెట్టాను. నిజామాబాద్ వాసిగా ఈ ప్రాంతంతో నాకున్న అనుబంధం అలాంటిది. మన సంస్కృతిలో ఉండే దావత్ గురించి, మటన్, తెల్ల కల్లు గురించి మాట్లాడాను. ఆ మాటల్లో తెలంగాణ వాళ్లను అవమానించానని, అవహేళన చేశానని కొంతమంది మిత్రులు కామెంట్లు చేసి, సోషల్ మీడియాలో పెట్టారని తెలిసింది. తెలంగాణ దావత్ నేను మిస్సవుతున్నాను. సంక్రాంతికి వస్తున్న ఈ రెండు సినిమాలు విడుదలయ్యాక దావత్ చేసుకోవాలని ఉంది అని చెప్పటం నా ఉద్దేశం. అదే విషయాన్ని ఈవెంట్ చివరిలోనూ చెప్పా. మన సంస్కృతిని నేను అభిమానిస్తా. అది అర్థం చేసుకోకుండా సోషల్ మీడియాలో రాద్ధాంతం చేస్తున్నారని తెలిసింది. నిజంగా మీరందరూ ఆ మాట వల్ల మనస్తాపం చెందితే క్షమించండి. నిజంగా నా ఉద్దేశం అది కాదు" అని స్పష్టం చేశారు.

ఆ సినిమాను గుండెలకు హత్తుకున్నారు..

నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో "ఫిదా" సినిమాను తీశానని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆ సినిమాకు ఎంతో ఆదరణ వచ్చిందన్నారు. కుటుంబ బంధానికి ఎంత విలువ ఇస్తామో అందులోని భానుమతి పాత్ర ద్వారా చెప్పామని.. ఆ మూవీ పెద్ద హిట్ అయ్యిందని తెలిపారు. అలాగే "బలగం" సినిమా తీసినప్పుడు తెలంగాణ సమాజం తమను అభినందించిందన్నారు. "ఇది మా సినిమా" అని ఇక్కడి ప్రజలు గుండెలకు హత్తుకున్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమపై ప్రశంసలు కురిపించాయన్నారు. తెలంగాణ వాసిగా ఈ రాష్ట్ర సంస్కృతిని హేళన చేస్తానని ఎలా అనుకున్నారో తెలియదన్నారు.

ఆ విధంగా పనిచేస్తా...

"నా మాటలు తప్పుగా అర్థం చేసుకుని ఉంటే క్షమించండి. మనోభావాలు దెబ్బతిన్నాయని అనుకుంటున్న వారికి నా క్షమాపణలు.. సినిమా రంగంలో కిందిస్థాయి నుంచి ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా ఎదిగాను. ఇటు సినిమా ఇండస్ట్రీ, అటు ప్రభుత్వానికీ మధ్యలో ఉంటూ పరిశ్రమకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నా. తెలంగాణలో తెలుగు సినిమా అభివృద్ధి చెందడంతో పాటు, యువతకు ఉపయోగపడేలా పనిచేస్తా. ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సూచనలు చేశారు. ఆ ప్రభుత్వంతో కూడా కలిసి పరిశ్రమ అభివృద్ధికి, తెలుగు సినిమాకు సహకారమందిస్తా. ఎఫ్‌డీసీకి రాజకీయాలతో సంబంధం లేదు. ఇలాంటి అనవసర విషయాల్లోకి నన్ను లాగొద్దని తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా" అంటూ దిల్‌రాజు వీడియోలో చెప్పుకొచ్చారు.

# రామగుండంలో దినదినగండంగా చిరు వ్యాపారుల పరిస్థితి నెలకొంది

**ఎన్నికల అప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమైనట్టు రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రమగుండం నియోజకవర్గంలోడైవర్షన్ పాలన నడుస్తుందని...అభివృద్ధి జపంతో కుల్చివేతల పర్వం సాగుతుందని, చిరు వ్యాపారుల ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా దుకాణ కూల్చివేతలు చేయడంతో వారి జీవితాలను పడ్డాయానిరామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని టీబీజీకేఎస్ కార్యాలయంలోఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి సుందరీకరణ పేరుతో ఎన్టీపీసీ గోదావరిఖని లో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్ చేస్తూ వారి జీవితాలను రోడ్డుమీద తీసుకువచ్చరని వారు దినదిన గండంగా బతికే పరిస్థితి నేడు నెలకోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామిలను నెరవేర్చకుండా ఈ ప్రభుత్వం ఈ ఎమ్మెల్యే దాట వేస్తున్నరని ప్రజల గొంతుకగా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని స్దానిక ఎమ్మెల్యే ను ప్రశ్నిస్తున్నమన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన మహాలక్ష్మి పథకం కింద మహిళలు నెలకు 2500 వృద్ధులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ రైతులకు రైతు భరోసా కింద 15 వేల రూపాయల పెట్టుబడి సహాయంఇప్పటి వరకు అమలు కాలేదనిప్రజలకు ఇచ్చిన హామీలు అమలు ఏమైనావో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజు ఠాగూర్ సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో ఏడుపులు పెడబొబ్బలు పెడుతూ మహిళలకు 2500 రూపాయలు వృద్ధులకు నాలుగు వేలు రైతు లకు 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచి

ఇప్పుడు సంవత్సర కాలం గడుస్తున్న ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. గత వైభవాన్ని పూర్వ వైభవాన్ని తెస్తా అని స్దానిక ఎమ్మెల్యే మాట్లాడుతున్నడని గత వైభవం అంటే ఈ ప్రాంతం ఒక గ్రామపంచాయతి... ఒక నోట్ ఫైడ్ ఏరియా.. ఒక మున్సిపల్ ప్రాంతం అన్నారు. ఓసిపి 5




బాస్టింగ్ లతో పరిసర ప్రాంతాల నివాసాలు పూర్తిగా దెబ్బతీంటున్నాయన్నాయని వాటిపై సింగరేణి యాజమాన్యంతో మాట్లాడాలన్నారు. సింగరేణి క్వాటర్స్ కు మౌలిక వసతుల కల్పించడం కోసం మాట్లాడాలన్నారు. దుకాణాలను కుల్చడం కాదని ఉన్న ఇళ్లను క్వాటర్లను కపాడాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామిలను నెరవెర్చాలని స్దానిక ఎమ్మెల్యే ను డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశం లో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేని నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు నారాయణదాసు మారుతి బోడ్డు రవీందర్ నూతి తిరుపతి సట్టు శ్రీనివాస్ జక్కుల తిరుపతి ఇరుగురాళ్ల శ్రావన్ శేషగిరి వెంకన్న ఆవునూరి వెంకటేష్ ముద్దసాని సంధ్యా రెడ్డి రాజేష్ ఆతరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేషన్ ఏర్పాటు ముమ్మాటికి గిరిజన హక్కులను హరించడమే

**కార్పొరేషన్ ఏర్పాటుతో 1/70 యాక్ట్ లోని పిసా చట్టాల పరిరక్షణ ప్రశ్నార్థకమే.... కొత్తగూడెంను కార్పొరేషన్ చేసే ఆలోచన విరమించుకోవాలి సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు: సభావత్ శ్రీనివాస్ నాయక్**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.11/ అక్షరం న్యూస్**

కార్పొరేషన్ ఏర్పాటుతో 1/70 యాక్ట్ లోని పిసా చట్టాల పరిరక్షణ ప్రశ్నార్థకమేనని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. శనివారం కొత్తగూడెం పట్టణంలో సేవాలాల్ సేన ముఖ్య నాయకులు సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస నాయక్ పాల్గొని మాట్లాడుతూ..... కొత్తగూడెం పరిధిలోని రామవరం, పాల్వంచ ఏజెన్సీ ప్రాంతమని, సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మమ్మాటికి గిరిజన హక్కులను, హరించడమే అవుతుందని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే గిరిజనులకు రావాల్సిన ఫలాలు, హక్కులు, చట్టాలు నీరు గారే ప్రమాదం ఉందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతో కార్పొరేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూరే విధంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. గిరిజన చట్టాలు హక్కులను కాలరాసే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల 1/70 యాక్ట్ లోని పిసా చట్టాల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతుందని, గిరిజనులు ఉపాధి హామీ పథకం కూడా కోల్పోతారని, రియల్ ఎస్టేట్ , కార్పొరేట్ శక్తుల గిరిజనేతరుల మెప్పు కోసమే కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు తెరమీదకు తీసు కోస్తున్నారని



ధ్వజమెత్తారు . దీన్ని తిప్పి కొట్టడానికి ఈనెల 20న సేవాలాల్ సేన ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు నాగేష్, సేవాలాల్ సేన సుజాతనగర్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్ వంశీ రాథోడ్, రాజా నాయక్, వీరేందర్ నాయక్, వినోద్ నాయక్, ప్రశాంత్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## బల్మూరి వనిత ఆధ్వర్యంలో బిజెపిలో భారీ చేరికలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ంభారత దేశాన్ని ప్రపంచానికి విశ్వ గురువుగా స్థాపించడానికి అన్నీ రంగాల్లో దేశాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించడానికి శుభిక్ష పాలన కొనసాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ .ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని రామగుండం బీజేపీ మాజీకార్పొరేషన్ అధ్యక్షులు అమరేందర్ రావు కోరారు.పెద్దపల్లి జిల్లా రామగుండం బల్మూరి వనిత అమరేందర్ రావు నివాసంలో బీజేపీ పార్టీలో చేరికల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు..ఈ సందర్భంగా ఎంబిసి మోస్ట్ బాక్ వార్డ్ క్లాస్ 36 కుల సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి..గాదె రాయమల్లు తో పాటు 100 మంది యువకులకు బల్మూరి వనిత రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు..కండువ కప్పి సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీ అభ్యున్నతి కోసం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం లో దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి కృషి చేయాలని సూచించారు..అనంతరంవారు మాట్లాడుతూదేశంలో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో బీజేపీ ప్రభుత్వం పలు రాష్ట్రాల్లో శుబిక్ష పాలన అందిస్తుందని..పేర్కొన్నారుదేశ అభివృద్ధి కోసం..కృషి చేయడానికి ప్రతి ఒక్కరూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోముందుకు రావాలని కోరారు..బీజేపీ పార్టీలో ప్రతి ఒక్కరికీఅందివచ్చే అవకాశాన్ని సద్వినియోగం..చేసుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు బూడిద రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి , ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇరుగురాల శివ కుమార్, 7వ డివిజన్ బూత్ అధ్యక్షులు.. అంకర్ భరత్ కుమార్ ,సీనియర్ నాయకులు ఉప్పలంచి శ్రీనివాస్ ,తదితర నాయకులు పాల్గొన్నారు

## ట్రాన్స్కో ఏడిఈ వెంకటేశ్వర్లను సత్కరించిన కళాకారులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఇటీవల గోదావరిఖనికి బదిలీ పై వచ్చిన విద్యుత్ శాఖ ఏడీఈ వెంకటేశ్వర్లును ఇప్టా ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి స్వామి, ఏపీఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేజిక్ రాజా, కోల్ ఇండియాస్థాయి క్రీడాకారులు, కళాకారులు చంద్రపాల్ శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛమందించి, శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కోల్ బెల్ట్ ప్రాంతవాసి అయిన వెంకటేశ్వర్లు ఎంతో సౌమ్యుడని, ఉద్యోగరీత్యా పలు ప్రాంతాలలో వివిధ హోదాలలో విధులు నిర్వహించినప్పటికి, తిరిగి మన ప్రాంతానికి బదిలీపై రావడం ఆనందదాయకమన్నారు. వారు ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా ఇటీవలనే నల్ల వజ్రం పురస్కారం అందుకోవడం విశేషమన్నారు. రామగుండం ప్రాంత విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు.

# కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 11 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం లోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మరియు హిల్-ఫోర్ట్ హై స్కూల్ లో శనివారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు అంగ రంగ వైభవంగా జరిపించారు.ఎస్ ఎస్ సి-2024 ఫలితాలలో రామగిరి మండలం లోనే 10/10 జిపిఏ సాధించిన కృష్ణవేణి ఆణిముత్యం కొలిపాక. కృష్ణ మనోహర్ కి 10,116/- క్యాష్ బహుమతిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తయారై వచ్చారు. పాఠశాల ఆవరణలో రంగు, రంగుల ముగ్గుల వేశారు. అదే విధంగా సంక్రాంతి పండగ యొక్క విశిష్టత లో భాగంగా భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకి భోగి పళ్ళ స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మాతృ మూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో సుమారు వంద మంది పాల్గొన్నారు. ఇందులోని విజేతలకు ప్రథమ బహుమతి 516రూ.లు, ద్వితీయ బహుమతి 316, తృతీయ బహుమతి 216 లతో పాటు రెండు కన్సోలేషన్ బహుమతులు 116/- రూ.లు లని ముఖ్య అతిథులగా విచ్చేసిన %=+% 3 జనరల్ మేనేజర్ సతీమణి, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర్ రావు, ఎస్ ఓటు జనరల్ మేనేజర్ సతీమణి గీతా రాణి, కలవచర్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్, మాజీ జడ్పీటీసి శ్రీమతి గంట. పద్మ - వెంకట రమణ రెడ్డి, సేవా సెక్రటరీ మల్లీశ్వరి , సేవా జాయింట్ సెక్రటరీ ఉమా దేవి , సేవా మెంబర్ అశ్విని ల చే ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి11/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఅలంపూర్ తాలూకా వడ్డెర సంఘం అధ్యక్షుడు తొత్తినోని డీలర్ నాగన్న ఆధ్వర్యంలో అయిజలో ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు.అయిజ పట్టణ కేంద్రంలోని కేబీఎస్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ప్రధాన కూడలిలో అయిజ మండల వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న 218వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం, ప్రజా సంఘాల నాయకులతో పాటు నియోజకవర్గంలోని వడ్డెర కులబంధువులు పాల్గొని మాట్లాడారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి ప్రధాన అనుచరుడిగా ఉంటూ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించిన వీరుడని, భావితరాలకు ఆదర్శప్రాయుడని,ఆయన చరిత్ర రాబోయే తరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ పాఠ్యపుస్తకాలలో ఆయన చరిత్రను ప్రచురించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల,వడ్డెర సంఘం అన్ని కుల సంఘాల నాయకులు, పట్టణ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు దుప్పట్ల పంపిణీ చేసిన చిలువేరు స్వామి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 11 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ ప్రాంతంలో నివాసం ఉంటున్న వలస కూలీలకు కార్మిక నాయకుడు చిలువేరు స్వామి తమ సొంత ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పొట్టకూటి కోసం వేరే జిల్లాల నుండి వలస వచ్చిన కార్మికులు సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి కాంట్రాక్టర్ల వద్ద, తాపీ మేస్త్రి ల వద్ద దినసరి కూలీలుగా పనిచేస్తున్నారన్నారు. చిన్న చిన్న కుటీరాలు ఏర్పాటు చేసుకుని వాటిలో జీవనం సాగిస్తూ ఎండ, వాన,చలికి, ఇబ్బంది పడుతూ ఉండటం వలన నా వంతు సహాయంగా కొంతమందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఇలా చాలామంది కనీస సౌకర్యాలు లేక వలస కార్మికులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**-అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి11/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోశనివారం అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం సంకాపురం గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నారుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు పాల్గొన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం క్రీడా కారులకు ఆల్ ద బెస్ట్ శుభాకాంక్షలు తెలిపి క్రీడాకారులు క్రీడలు ఆడడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. ఓటమి గెలుపు అనేది సహజమే కావున గెలవడానికి ప్రయత్నించాలి అనే సంకల్పం క్రీడాకారులు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, నాయకులు,గ్రామ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు

**-అయిజ ఎస్సై విజయ భాస్కర్**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి11/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఆటో డ్రైవర్స్ తో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం సమయంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు అయిజ ఎస్సై విజయ భాస్కర్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్సై విజయ భాస్కర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు రోడ్ సేఫ్టీ నిబంధనల గురించి చర్చించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

## ఘనంగా అక్షర ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి11/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోశుక్రవారం అయిజ మున్సిపాలిటీ పరిధిలో అక్షర ఉన్నత పాఠశాలల్లో సంక్రాంతి ముందస్తు సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ యు.మహేందర్ ఆధ్వర్యంలో జరిగాయి. విద్యార్థులు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను తెలియజేసే విధంగా ముగ్గులు, వివిధ కలాకృతులను తీర్చిదిద్దారు. అనంతరం పాఠశాలల్లో భోగి మంటలు వేసి, హరిదాసు కీర్తనలతో సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ముందస్తు భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి పండగను విద్యార్థులు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు.శంకరసురుడు అనే రాక్షసుడిని మహావిష్ణువు సాధించిన విజయం వంటి పురాణ కథలతో కూడా ఈ పండుగ ముడిపడి ఉంది అని పేర్కొన్నారు.మకర సంక్రాంతి యొక్క ప్రాముఖ్యత దాని ఖగోళ మరియు పౌరాణిక అంశాలకు మించి విస్తరించింది. ఇది చీకటిపై కాంతి విజయాన్ని, చెడుపై మంచిని మరియు నిరాశపై ఆశను సూచిస్తుంది. పండుగ పునరుద్ధరణ, కృతజ్ఞత మరియు జీవిత ఔదార్యాల వేడుకల సమయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయిలో పతకాలను సాధించిన అయిజ తాయిక్వాండో విద్యార్థులను అభినందించిన మాస్టర్లు

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి11/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోని అయిజ పట్టణానికి చెందిన తాయిక్వాండో మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి పథకాలను సాధించిన సందర్భంగా అభినందించిన సీనియర్ మాస్టర్ మధుకుమార్,మరియు మాస్టర్ షేక్షావలి ఆచారి.అనంతరం ఈనెల 9 మరియు 10వ తేదీలో గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో జరిగిన ఉమ్మడి మొదటిది మగబూబ్నగర్ జిల్లా తైక్వాండో ఛాంపిప్షిప్ లో ఉమ్మడి జిల్లా స్థాయి తాయిక్వాండో మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఐజ పట్టణానికి చెందిన తాయిక్వాండో విద్యార్థులు ప్రతిభ చాటి అత్యధిక పతకాలను సాధించటం జరిగింది.అయిజ పట్టణంలోని మారుతి తాయిక్వాండో అకాడమి విద్యార్థులు (16) పతకాలను సాధించడం నిజంగా మన అయిజ పట్టణానికి గర్వకారణమని గోల్డ్ మెడల్ సాధించిన వారు ,క్యాడట్ మరియు సీనియర్ విద్యార్థులు ఈ నెలలో జనవరి 27 నుంచి 30 వరకు హైదరాబాద్ లో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని ఈ మాస్టర్లు తెలిపారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో కూడా ఇలాగే పతకాలు సాధించి సొంత ఊరికి, తల్లిదండ్రులకు, మాస్టర్స్ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ నవదీప్,రాజశేఖర్ తాయిక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు.



# గనుల పైన అంబులెన్స్ లకు దిక్కులేదు కానీ. షాపింగ్ కాంప్లెక్స్‌ల కోసం ఆరాటపడుతున్న సింగరేణి యాజమాన్యం

### సింగరేణి ఆసుపత్రుల్లో కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

### డాక్టర్లను పూర్తిస్థాయిలోకి అందుబాటులో ఉంచాలి

### ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులన్నీ వెంటనే భర్తీ చేయాలి




**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లిసింగరేణి యాజమాన్యం ప్రతి గని పై అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించకపోవడం మూలంగా యువ కార్మికుల సురేష్ గుండెపోటుతో ప్రాణాలు వదలడం జరిగిందనీ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు తోకల రమేష్ అన్నారు.. గని పై ఉండే ప్రాథమిక వైద్య సదుపాయం కూడా సరిగా లేకపోవడం అంబులెన్స్ సకాలంలో గని పైకి చేరుకోకపోవడం మూలంగా సురేష్ అనే కార్మికుడు మృతి చెందడం జరిగింది. దీనికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యమే అని స్పష్టం చేస్తున్నాం. వాస్తవానికి గని కార్మికులకు సంక్షేమ సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపని సింగరేణి యాజమాన్యం బజార్లలో షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం పేరిట వేల కోట్లు ఖర్చు చేస్తూ కార్మికుల సొమ్మును ఇష్టం వచ్చినట్టు ఖర్చు చేస్తున్నది. ప్రతి గని పై అంబులెన్స్ సౌకర్యం కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి షాపింగ్ కాంప్లెక్స్ ల కోసం మాత్రం పరుగులు పెడుతున్నది. అభివృద్ధికి సింగరేణి యాజమాన్యం సహకరించడంలో మేం వ్యతిరేకం కాదు. కానీ అదే స్థాయిలో సింగరేణి యాజమాన్యం గని కార్మికుల రక్షణ కోసం సంక్షేమ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నది. సింగరేణి ఆస్పత్రిలో ఎక్కడ కూడా మెరుగైన వైద్యం లేదు. తెల్ల గోళీలు ఎర్ర సూదులు అంటూ పాడిన పాట వందకు వందశాతం సింగరేణి ఆసుపత్రులకే వర్తిస్తుంది. డాక్టర్లు లేని వైద్యశాలలు కనీస మందులు కూడా అందుబాటులో లేకుండా సింగరేణి యాజమాన్యం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. సింగరేణి చైర్మన్ బలరాం ఇప్పటికైనా వైద్య సదుపాయం విషయంలో దృష్టి సారించాలని కోరుతున్నాం. సురేష్ లాంటి యువ కార్మికులు బలికాకుండా సకాలంలో వైద్య సదుపాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులన్నీ సత్వరమే భర్తీ చేసి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మెరుగైన వైద్యం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని చైర్మన్ బలరాం ని కోరుతున్నాం.

# కాంగ్రెస్ పేద ప్రజలపై కక్ష సాధిస్తుంది

### బీ జేఎంసి టీఆర్ఎస్ అధ్యక్షులు ఆర్ నాగరాజు





**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 11 / అక్షరం న్యూస్ :**


కాంగ్రెస్ పేద ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజు అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ లో మునిసిపల్ అధికారులు బుల్డోజర్లతో చిరు వ్యాపారుల షాపులు ధ్వంసం చేయడాన్ని ఆయన ఖండించారు. ఈ మేరకు బాధితులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి పేదల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో పేదలకు నాటి కెసిఆర్ ప్రభుత్వం అందగాని ఇచ్చిందని పూర్తి చేశారు కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. పేదల షాపులను బుల్డోజర్లతో కూల్చివేయటమ ఏంటని ప్రశ్నించారు. తాము చిరు వ్యాపారులకు అండగా ఉంటామని తెలియజేశారు. చిరు వ్యాపారులు నాగరాజుతో తమ బాధను గోడును వెల్లబోసుకున్నారు. బాధితులకు జరిగిన నష్టానికి బాధ్యులు ఎవరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్న తమను ఈ విధంగా నడిరోడ్డు పైన పడేయడం ఏంటని చిరు వ్యాపారులు కంటతడి పెట్టారు. వ్యాపారులు కన్నీరు పెట్టడంతో చలించిన బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రావు కోళ్ల నాగరాజు వారికి అండగా ఉంటామని భరోసా ను ఇచ్చారు. బాధితులను ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు, కమిషనర్ ఆదుకోవాలని లేనిపక్షంలో బాధితులకు అండగా నిరసన కార్యక్రమం తో పాటు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

### ప్రాథమిక వైద్య కేంద్రం అంతార్గం లో 108 వాహనాన్ని ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఆశ వర్కర్లకు ఎమ్మెల్యే సూచన రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యం గురించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టండి





**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్గం మండల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మా కాన్సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని 108 వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మక్కన్ సింగ్‌మాట్లాడుతూరామగుండం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించదానికి ప్రభుత్వ పథకాలు కాకుండా రామగుండం అభివృద్ధి కోసం బట్టి విక్రమార్క అదేవిధంగా శ్రీధర్ బాబు చొరవతో ప్రత్యేక నిధులు తీసుకొని రావడం జరుగుతుంది . ఈ సందర్భంగా బట్టి విక్రమార్కకి , శ్రీధర్ బాబు కి రామగుండం ప్రజల పక్షాన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారుఇంటి ఇంటికి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల క్షేమము కోసం వైద్యులు, మరియు ఆశ వర్కర్లు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అదేవిధంగా, మీ మీ గ్రామాల్లో ఉన్న రెసిడెన్షియల్ స్కూల్ లలో ఉన్నటువంటి విద్యార్థుల ఆరోగ్యం గురించి మీరు కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి, మండల వైద్య అధికారులు , సిబ్బంది ,మండల అధ్యక్షుడు హనుమాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

### జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి- 11 అక్షరం న్యూస్**

మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి అన్నారు. శనివారం జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వడ్డే ఒబన్న జీవిత ప్రస్థానాన్ని సిబ్బంది చదివి వినిపించారు.జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి మాట్లాడుతూ,లి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తొలిసారి సవాల్ చేసిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డికి మిత్రుడు, జీవితం లోనూ, పోరాటం లోనూ , మరణం లోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలను ఈరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. 1807 సంవత్సరం జనవరి 11న వడ్డె ఓబన్న జన్మించారు , చిన్నప్పటి నుంచి నరసింహా రెడ్డి తో స్నేహం మొదలై మరణం వరకు కొనసాగిందని అన్నారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం రైతులపై అధికంగా పనులు విధిస్తే 1845 లో సైరా నరసింహారెడ్డి నాయకత్వంలో ఉద్యమ ప్రారంభమైందని, వడ్డె ఓబన్న ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, బ్రిటిష్ పాలకులతో వీరోచితంగా పోరాడారని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యాంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వడ్డె ఓబన్న గారి జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, వడ్డెర సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## పిసిసి అధ్యక్షుడు ముఖేష్ గౌడ్ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)**

హైదారాబాద్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర ,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ శ్రీను . మండల నాయకులు ఉతుకూరి రంజిత్...అదేవిధంగా హైదరాబాద్ హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ లనుమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచు అందించి, నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్, మండల నాయకులు ఊటుకూరి రంజిత్

## వీరన్న సేవలో ఇంటెలిజెన్స్ ఎస్పీ



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 11(అక్షరం న్యూస్):**

కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శనివారం వరంగల్ ఇంటెలిజెన్స్ ఎస్పీ భాస్కర్ వీరన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. జాతరలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పలు జాగ్రత్తలు వహించాలని అన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఆటంకం కలగకుండా చూసుకోవాలన్నారు. జాతరలో పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో ఇంటెలిజెన్స్ డీఎస్పీ సత్యనారాయణ, ఇంటెలిజెన్స్ సీఐ జితేందర్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై సాయిబాబు ఉన్నారు.

## కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు: కురుమ సాయిబాబా



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 11/అక్షరంన్యూస్:**

రానున్న స్థానిక సంస్థల ఎ న్నికల్లో పార్టీ కోసం కార్యకర్తలు కష్టపడి క లిసికట్టుగా పనిచేయాలని ఎల్లారెడ్డి మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సా యిబాబా అన్నారుఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు శనివారం మాచాపూర్ ఎంపీటీసీ పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో స మావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు రా నున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఖరా రు చేసినవ్యక్తిని పక్షపాతం లేకుండా అంద రూ సహకరించిగెలిపించుకోవాలని సూచిం చారు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులనుప్రజలకు వివరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య మాజీసర్పంచ్ సాయిరాములు సామల కృష్ణ వెంకట్రాములు ప్రవీణ్ రాకేష్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

## జై గౌడ ఉద్యమం క్యాలండర్ ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 11/అక్షరంన్యూస్:**

జై గౌడ ఉద్యమం కామారె డ్డి జిల్లా క్యాలెండర్ ను శనివారం పిసిసి అ ధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తన చేతుల మీదుగా ఆవిష్కరించారుఈ సంద ర్భంగా ఆయనమాట్లాడుతూ గౌడ సమస్య ల పరిష్కారానికి జై గౌడ ఉద్యమం చేస్తున్న కృషిని కొనియాడారు గౌడుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని కా టమయ్య రక్ష పేరిట గీతా కార్మికులకు రక్ష ణతో కూడిన పనిముట్లను అందిస్తుంద న్నారుఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రా మారావుగౌడ్ టిపిసిసి కార్యదర్శి మాదు స త్యం గౌడ్ హిమాయత్ నగర్ కార్పొరేటర్ జి రామన్ గౌడ్ జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అ ధికార ప్రతినిధి బాంబోతుల లింగాగౌడ్ జై గౌడ్ ఉద్యమంజిల్లాఅధ్యక్షుడు రంగోల ము రళి గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకెన గా రి శ్రీనివాస్ గౌడ్ ప్రశాంత్ గౌడ్ పందరి గౌడ్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వడ్డె ఓబన్న జయంతి

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 11:**

తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా 2వ సారి వడ్డె ఓబన్న జయంతి ఉత్సవాలను నిర్వహించే భాగంగా శనివారం మండల కేంద్రంలోఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వడ్డెర కుల సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూవడ్డె ఓబన్న కీర్తి ని వివరిస్తూ సమాజ అభివృద్ధిలో వడ్డెరల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అల్లెపు రాములు, గండికోట యాదగిరి, సమ్మయ్య, పల్లపు మహేందర్, శివరాత్రి రాజు, కొమురయ్య, పల్లపు రాజు, గండికోట నరసింహ, మహేందర్, గండికోట రవీందర్, రామచందర్, యాదగిరి, శివ, నవీన్, కుమార్, పల్లపు నరసింహ, దుర్గయ్య, సాంబరాజు పాల్గొన్నారు



# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ....

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు..**

**వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తించేలా చర్యలు..**

**20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమి లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..**

**ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..**





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)**

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడీఓ, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి ఈ పథకాల అమలుకు బాధ్యత వహించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి జాబితా నుంచి సదరు లబ్ధిదారులను తొలగించాలని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులలో అనవసర అపోహలు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇల్లు లేదా కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ లే ఔట్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాములకు , మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా లేని భూములను జాబితా నుంచి తొలగించి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అమలు చేయాలని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని, గ్రామ సభలో జాబితాపై ఏవైనా అభ్యంతరాలు వస్తే ఎంపిడీఓ 10 రోజులలోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రొసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, పట్టణాలలో మున్సిపల్ కమీషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడత క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఈ జాబితాను అధికారులు జనవరి 15 లోగా ధ్రువీకరించి జనవరి 20 లోపు అభ్యంతరాలను స్వీకరించి జాబితా అందజేయాలని, గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఆ వివరాలను జిల్లా ఇంచార్జి మంత్రికి అందించాలని, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది మంత్రి పరిగణ ప్రకారం నిర్ణయం తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**300 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి**

# మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన రాయిగూడెం గ్రామస్తులు..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో నేలకొండపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన 300 కుటుంబాలు చేరాయి. సొసైటీ డైరెక్టర్ కోసూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సూరేపల్లి సుజాత, సూరేపల్లి ప్రభాకర్, సూరేపల్లి ప్రేమ్ కుమార్ తదితరులు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.


## రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి- ఆర్టీఓ కవిత



**మద్నూర్ /జనవరి 11(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

జాతీయ రహదారి ( యన్. హెచ్ ) పై ప్రయాణం చేసే వాహనదారులకు మద్నూర్ ఆర్టీఓ చెక్ పోస్ట్ అధికారిణి కవిత ( అసిస్టెంట్ మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ ) వాహనదారులకు సురక్షిత ప్రయాణం చేయాలని అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడుపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేసే ద్విచక్ర వాహనదారులకు ఆర్టీఓ కవిత గులాబీ పువ్వులు అందించి అభినందించడం జరిగింది. ఆటోలు నడుపే డ్రైవర్లకు మద్యం సేవించి ఆటోలు నడపారాదని తెలిపారు. ఆర్టీఓ కవిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రత వారోత్సవాలు జనవరి 01 నుండి 31 వరకు డ్రైవర్లకు అవగాన కల్పించి ప్రమాదాలు జరగకుండా వాహన డ్రైవర్లకు అవగాన కల్పించి నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. నిర్లక్ష్యంగా, మద్యపానం, అతివేగం వాహనాలు నడపడం మూలంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న విషయాన్నీ తెలియజేశారు. మైనార్లను వారి యొక్క తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. 18 ఏళ్ళు వయస్సు నిండిన వారు వాహనాలు నడపాలని కోరారు. ప్రతి ఒక్కరు లైసెన్సు, వాహనాలకు తప్పకుండ ఇన్సూరెన్సు కలిగి ఉండాలని కోరారు. నాలుగు చక్రాల వాహనాలు నడుపే డ్రైవర్లు తప్పకుండ సిట్ బెల్టు పెట్టుకొని ప్రశాంతంగా వాహనాలు నడపాలని కోరారు. మద్యం సేవించి, అజాగ్రత్తగా వాహనాలు నడుపే వారిపై చట్టారమైన చర్యలు తీస్కొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర సరిహద్దు మద్నూర్, దెగ్లూర్ గుండా వచ్చే పోయే వాహనదారులకు ఆర్టీఓ కవిత, కానిస్టేబుల్ గంగామణి, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వీఐపి దర్శనాలు ఈసారి కూడా బంద్..



**అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 11(అక్షరం న్యూస్):**

కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు భారీగా భక్తులు తరలిరానుండడంతో ఈసారి కూడా వీఐపీ పాసులు రద్దు చేసినట్లు ఈవో కిషన్ రావు శనివారం తెలిపారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల జాతరలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా వీఐపి పాసులు రద్దుచేసి, టికెట్ కొనుగోలు ద్వారానే వీరన్నను దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరైనా వీఐపి పాసుల కోసం రూ.200 చెల్లించి స్వామివారిని దర్శించుకోవాలన్నారు. ఆలయానికి ఆదాయాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తల కోసం వీఐపీ పాసులను కొనుగోలు చేస్తారని తెలిపారు. ఈసారి కొత్తకొండ జాతరకు భక్తులు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున, అందుకు తగ్గట్లుగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## సామాజిక సేవ అవార్డు అందుకున్న ప్రభు త్వ ఉపాధ్యాయుడు జమీల్ అహ్మద్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 11/అక్షరంన్యూస్:**

ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ సామాజిక కార్యక్రమా లలో చురుకుగాపాల్గొంటూ తనవంతు కృ షి చేస్తున్న మొహమ్మద్ జమీల్ అహ్మద్ సామాజిక సేవ అవార్డును అందుకున్నారు. పొట్టి .శ్రీరాములుతెలుగు విశ్వ విద్యాలయం లో టిఎస్పిఎస్ఆర్ టిఎస్ మెసజనరల్ బా డీ సమావేశంలో సామాజిక సేవ అవార్డుకు ఎంపికైనందున శనివారంప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ షబ్బీర్ అలీ తన చే తుల మీదుగా ఆయనకు అవార్డును అంద జేశారు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధుల ను నిర్వహిస్తూ సామాజిక సేవలో ఇప్పటి వరకు ఆపదలో ఆపద్బాంధవుడిగా27 సా ర్లు రక్తదానంచేస్తూ తలసేమియ చిన్నారు ల కోసంఎన్నో రక్తదానశిబిరాలలో ఆయన తన వంతు పాత్రను పోషించి విజయవం తం చేశారు అవార్డుకు ఎంపికైన ఆయనకు కార్యవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా స న్మానించారుఈ సందర్భంగా ఆయన ప్రత్యే కంగా టీఎస్ మేసా అధ్యక్షుడు ఫారూఖ్ అ హ్మద్ కు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

## మిట్టపల్లి నాగేశ్వరరావు కి నివాళులర్పించిన బాధావత్ సైదులు నాయక్ ..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 11 (అక్షరంన్యూస్)**

ఏన్కూర్ మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన మిట్టపల్లి నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. శనివారం ఆయన దశదినకర్మ తిమ్మారావుపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఉప్పల్ చెలక మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఐ నాయకులు భరత్ నాయక్,పలువురు నాయకులు ఉన్నారు.

# కొత్తకొండ జాతరలో పటిష్ట బందోబస్తు

## డీసీపీ షేక్ సలీమా



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 11(అక్షరం న్యూస్):**

కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతరలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ సౌత్ సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తెలిపారు. జాతర నేపథ్యంలో భద్రత ఏర్పాట్లు పరిశీలించడంపై శనివారం వీరభద్ర స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, ఈవో కిషన్ రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. ఈవ్ టీజింగ్, మహిళలతో అనుచితంగా ప్రవర్తించడం, చోరీలకు పాల్పడడం వంటి ఘటనలపై పోలీసులు స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలు నిరంతరం గస్తీ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. వీరన్న గుట్ట పైకి మెట్ల దారి నిర్మాణాన్ని పరిశీలించారు. గుట్ట పైకి వెళ్లే వారి భద్రత కోసం 40 మంది పోలీస్ సిబ్బందిని కేటాయించాలని సీఐ రమేష్ కు సూచించారు. జాతరలో 700 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీసీపీ వెంట ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై సాయిబాబు ఉన్నారు.

# జాతీయ గోర్ బంజారా భారత్

## రత్న అవార్డుకు అందుకున్న... ఎల్ హెచ్ పి ఎస్. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ రామ నాయక్



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి (అక్షరంన్యూస్)**

పౌరా దేవి మహారాష్ట్ర ధర్మిక గురువు సన్యాసి డాక్టర్ రామ్ రావు మహారాజ్ బంజారా యొక్క నాలుగో వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా సామాజిక సేవ మరియు సామాజిక సహకారం ద్వారా మీరు చేసిన విశిష్ట కృషికి గౌరవ సూచనంగా జాతీయ సన్యాసి డాక్టర్ రామరావు మహారాజ్ జాతీయ గోర్ బంజారా రత్న అవార్డు సామాజిక అభివృద్ధి సమైక్య (భారతదేశం) మీరు రెండేళ్ల 2025 కి అవార్డు అందుకున్నారు.అని తెలియజేశారు. బాబు సింగ్ జి మహారాజ్ ఎమ్మెల్యే లెజిస్లేటివ్ కౌన్సెలింగ్ మహారాష్ట్ర తీర్థ క్షేత్రం. పౌర క్షేత్రం మహారాష్ట్ర ఆయన పాద కమలం నుండి. 11.1.25 నా బోర్ బంజారా భారత్ రత్న మహారాష్ట్ర పౌరా దేవి శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మందిర ప్రాంగణంలో అందజేశారు.

# సింగరేణి సహకారంతో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్

**24 కోట్లతో నిర్మించబోయే షాపింగ్ కాంప్లెక్స్ 15 కోట్లతో పనులను ప్రారంభిస్తున్నాను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**కోల్ బెల్టు ను ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ...**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

లిసింగరేణి సంస్థ సహకారంతో గోదావరిఖని పట్టణ చౌరస్తా సమీపంలో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. గాంధీ మార్కెట్ స్థలంలో నూతనంగా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి సింగరేణి జిఎం లలిత్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. 24 కోట్ల వ్యయంతో ఈ ప్రాంతంలో ఊహించని రీతిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, నగర సుందరీకరణలో భాగంగా ఒక్కొక్కటిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.. లిఏడాదిలోపు కాంప్లెక్స్ పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి విషయంలో సింగరేణి సంస్థను అడిగిన వెంటనే సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రధానంగా కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పిస్తామన్నారు. చిరు వ్యాపారులకు తాత్కాలికంగా ఇబ్బంది అయినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రణాళికలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రైతన్నలకు వ్యవసాయాన్ని ఇబ్బంది లేకుండా బండల వాగు ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందిస్తామన్నారు.. లిఎన్టీపీసీ తో పాటు జెన్కో పవర్ ప్లాంట్ ను నిర్మించి పారిశ్రామిక అభివృద్ధితోపాటు అర్హత కలిగిన యువతకు ఉద్యోగ భృతి కల్పిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. సింగరేణి అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో జిఎం లలిత్ కుమార్ మహంకాళి స్వామి సుదర్శన్ పాత పెల్లి ఎల్లయ్య కొలిపాక సుజాత పెద్దెల్లి ప్రకాష్ మారెల్లి రాజిరెడ్డి ముస్తఫాసింగరేణి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుడిపై హత్యాయత్నం

నలుగురిపై కేసు నమోదు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 11:**

మండలంలోని జాఫరగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కర్నె అశోక్ పై భూ వివాదంలో అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు శుక్రవారం రాత్రి దాడి చేయగా తలకు తీవ్ర గాయాలయ్యారు సి. కర్నె అశోక్ పై అనుముల మల్లయ్య, అతని కుమారుడు రాజు, తమ్ముళు అనుముల నర్సయ్య, అనుముల రాములు నలుగురు కలిసి పార కర్ర, గొడ్డలితో దాడి చేశారు. గాయపడిన కర్నె అశోక్ ను జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అశోక్ భార కర్నె సుగుణ ఫిర్యాదు మేరకు అనుముల మల్లయ్య, రాజు, నర్సయ్య, రాములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.అశోక్ ను పరామర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్.. దాడిలో గాయపడి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నాయకుడు కర్నె అశోక్ ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు శనివారం పరామర్శించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు కావటి భాస్కర్, మంద రమేష్, తాటికొండ వెంకటేష్ యాదవ్, మూడు ధర్మ, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు ఉన్నారు

## గౌడ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలి

**– గోపా జిల్లా అధ్యక్షుడు అంజనేయులుగౌడ్**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 11:**

గౌడ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని గోపా జిల్లా అధ్యక్షుడు మేకలపోతుల అంజనేయులుగౌడ్ అన్నారు.మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం గోపాసభ్యులు, గౌడ సంఘం పెద్దలతో కలిసి ఆయన గోపా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు,అనంతరం గోపా మండల అధ్యక్షుడు పుల్ల రవిగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంజనేయులుగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గోపా ఆద్వర్యంలో సేవా కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి గౌడ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. సర్వాయి పాపన్న స్ఫూర్తిగా సమస్యల పరిష్కారం కోసం ఏకతాటిపై ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు. మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, నాయకులు మల్కపురం లక్ష్మయ్యగౌడ్, నామాల బుచ్చయ్యగాడ్, గైని శ్రీనివాస్ గౌడ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ కుర్ర సురేందర్ గౌడ్ కోళ్ల రవిగౌడ్, దుబ్బాక నాగేష్, రంగు రాజు, మల్కాపురం చంద్రమౌళి, మాచర్ల శ్రీనివాస్, కుర్ర రాజు, కోళ్ల సాయి గౌడ్, యాకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బాల సుధాకరరావు కి సీఎం రిలీఫ్ ఫండ్


**– చెక్కును అందజేసిన... చైర్మన్ మువ్వా**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి మండలం, సిద్దారం గ్రామానికి చెందిన బాల సుధాకరరావు కి రూ.42 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుడికి రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి శాఖ చైర్మన్ మువ్వా విజయబాబు అందజేశారు. సహకరించిన పొంగులేటి, మువ్వా, సిద్దారం కాంగ్రెస్ నాయకులు శివ, సతీష్ కు బాధ్యుడు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## పూలతో ప్రేమగా...తన ఇంటి గృహ ప్రవేశానికి విచ్చేసిన మంత్రి పొంగులేటికి స్వాగతం పలికిన అభిమాని గాలిబ్ పాషా..





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 11 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : తన ఇంటి గృహ ప్రవేశానికి విచ్చేసిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో పొంగులేటి అభిమాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలిబ్ పాషా పూలతో ప్రేమగా స్వాగతం పలికాడు. కారు దిగింది మొదలు తన ఇంటి లోనికి వచ్చేంత వరకు బంతి, ఛామంతి పూలపాన్పుతో స్వాగతం పలికాడు. అనంతరం వారి పిల్లలను దగ్గరకు తీసుకుని పొంగులేటి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. వారి ఆతిథ్యాన్ని స్వీకరించవచ్చు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రైతుల అభివృద్ధికి పెద్ద పేట..

పగిడేరు ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శించిన కొత్వాల.. రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ, జనవరి 11 (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రాష్ట్ర రైతాంగ అభివృద్ధికి పెద్ద పేట వేస్తున్నదని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పినపాక నియోజకవర్గం పరిధిలోని పగిడేరు లో డీసీఎంఎస్ ద్వారా నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కొత్వాల సందర్శించారు. తూకం వేయు విధానం, తూర్పార పట్టడం, లారీ ల ద్వారా ధాన్యం రవాణా విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేపట్టి తిరిగి వారికి రుణాలు ఇస్తున్నదన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర చెల్లిస్తూ సన్నబియ్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన వారికి క్వింటాలుకు 500 రూ// బోనస్ గా ఇస్తున్నదన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర ఇస్తూ దళారీల నుండి రైతులను కాపాడుతున్నదన్నారు. త్వరలోనే రైతు భరోసా 12 వేల రూపాయలు ఎకరానికి ఇవ్వనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పగిడేరు మాజీ సర్పంచ్ తాటి భిక్షం, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ వార్డులో నేడే ముగ్గుల పోటీలు



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 11 (అక్షరంన్యూస్)**

వైరా శిరిడి సాయిబాబా మందిరం దగ్గర మధ్యాహ్నం రెండు గంటల నుండి సంక్రాంతి పండగ పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత తెలిపారు. ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు మరియు ముగ్గులు వేసిన ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు పేరు నమోదు కొరకు సంప్రదించండి సెల్ నెంబర్. 9908447676.. 8341181258.

# మారెడ్డి వెంకట నర్సయ్యకు కన్నీటి వీడ్కోలు..

**మేనమామ పాడెమోసిన మాజీ ఎంపీ నామ సోదరులు..**

**అంతిమ యాత్రలో పాల్గొన్న జిల్లా ప్రముఖులు..**

**శాస్త్రోక్తంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన మారెడ్డి సోదరులు..**

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)**



తమ మేనమామ మారెడ్డి వెంకట నరసయ్య అంతిమయాత్రలో పాడే మోసి, దహన సంస్కారాలలో పాల్గొని మాజీ ఎంపీ నామ సోదరులు తమ రక్త సంబంధానికి ఉన్న విలువను చాటుకున్నారు. ఖమ్మం నగరానికి చెందిన మారెడ్డి వెంకట నరసయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత నామ నాగేశ్వరరావు మాతృమూర్తికి స్వయనా సోదరుడైన వెంకట నరసయ్య మృతి చెందారన్న వార్త తెలుసుకొని ఖమ్మం నగరం లోని బ్యాంక్ కాలనీ నందు వారి స్వగృహంలో వెంకట నరసయ్య పార్థివదేహాన్ని మాజీ ఎంపీ నామ సోదరులు వారి కుటుంబ సభ్యులు సందర్శించి పూలమాలలు వేసి కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, ఆయన సతీమణి చిన్నమ్మ, వారి కుమారుడు భవ్యతేజ, కోడలు, నామ సోదరుడు నామ రామారావు వారి కుమారుడు సాయిరాం, సోదరులు సీతయ్య, కృష్ణయ్య, సోదరిమణులు ధనమ్మ వారి కుమారుడు శ్రీను, తులసమ్మ వారి కుటుంబ సభ్యులతో సహా విచ్చేసి వారి ఆత్మీయ బంధువుకు కడసారి వీడ్కోలు పలికారు. కాగా నామ, ఆయన సోదరులు వారి మేనమామతో వారికి ఉన్న అనుబంధాన్ని గత కాలపు జ్ఞాపకాలను గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. మారెడ్డి వెంకట నరసయ్య మృతి చెందారని తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన రాజకీయ, సామాజిక సంఘాల ప్రముఖులు, శ్రేయోభిలాషులు శనివారం ఉదయం వెంకట నరసయ్య గారి నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మారెడ్డి వెంకటనర్సయ్య ముగ్గురు కుమారులు... మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావు, వీరయ్య వారి తండ్రి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్సీ బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు,మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం నగర మేయర్ పూలుకొల్లు నీరజ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, బిఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, డిసిసిబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, బిఆర్ఎస్ చింతకాని మండల



అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చింతకాని మండల మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ మోతుకూరి సుధాకర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, గోద్దేటి మాధవరావు,టిడిపి జిల్లా సీనియర్ నాయకులు కేతినేని హరీష్, తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, తన్నీరు రవి, బత్తుల శ్రీను, మోతుకూరి శ్రీను, సామినేని శేషగిరిరావు, యువజన నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



### 47 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న

# రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్‌కు మద్దతుగా..

## ఖమ్మం పాత బస్టాండ్ వద్ద సంఘీభావ రైతు దీక్ష.




**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 11 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:- చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ 47 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలకు ముప్పు ఏర్పడితే అందుకు కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహించాల్సి ఉంటుందని సంయుక్త కిసాన్ మోర్చ నేతలు నల్లమల వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు అన్నారు.వ్యవసాయ రంగం లో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం పరిష్కారం చేయాలి అని,రైతులు పండించిన పంటలు కు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ పంజాబ్ హర్యానా సరిహద్దులో ఖనేరీ లో 47 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్ కు మద్దతుగా శనివారం ఖమ్మం పాత బస్టాండ్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం గా రైతు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చ నేతలు నల్లమల వెంకటేశ్వరరావు బొంతు రాంబాబు, మాదినేని రమేష్,దొడ్డపాటి రమేష్, మల్లీడ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలం గా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభం లో ఉన్నారు అని అన్నారు, గత ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా నల్ల చట్టాలను రద్దు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదు అన్నారు. మరోవైపు నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం అమలు చేయాలని ప్రయత్నం చేయడం వల్ల, ప్రైవేట్ వ్యవసాయ మార్కెట్లు కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లు దివాళా తీసే అవకాశం ఉందని అన్నారు, పంజాబ్ హర్యానా రైతులు ఆందోళన, పోరాటం కేవలం ఆ ప్రాంత రైతులు కోసం కాదు అని, దేశవ్యాప్త రైతులు ప్రయోజనం ఉందని గ్రామ, గ్రామన జగ్జిత్ సింగ్ దల్లేవాల్ కు మద్దతుగా సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు, పెరుగుతున్న పెట్టుబడులు కి సమాన స్థాయిలో రైతులు పండించిన పంటలు కు గిట్టుబాటు ధరలు పెరగకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం సోసైటి చైర్మన్ తాతా రఘు రాం,సంయుక్త కిసాన్ మోర్చ నాయకులు మురళి, యం సుబ్బారావు,మేరుగు సత్యనారాయణ, తాటి వెంకటేశ్వరరావు, బండి రమేష్,ఎర్ర శ్రీనివాసరావు, వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, చింత నిప్పు చలపతిరావు, పొన్నగంటి సంగయ్య, తాళ్ళపల్లి కృష్ణ, సంద్ర ప్రసాద్,బిక్కసాని గంగాధర్, వత్సవాయి జానకి రాములు ,పగిడిపల్లి ఏసు,వెంకటప్పారావు, కోల్లేటి ఉపేందర్,నాన్నక కృష్ణమూర్తి, యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, మాడపాటి రాజేష్, కార్మిక సంఘం నాయకులు పాషా , రైతు సంఘం నాయకులు రాయల శ్రీనివాసరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, ప్రతాప్ నేని వెంకటేశ్వరరావు, శ్రీధర్,మందడపు వెంకన్న, సుదర్శన్ రెడ్డి,కోటేరు నర్సి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తుడుందెబ్బ ఉమ్మడి జిల్లా మహా సభను జయప్రదం చేయాలి కొత్తగూడ లో కరపత్రం ఆవిష్కరణ.



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జనవరి 11 (అక్షరం న్యూస్)**

ఉమ్మడి మండలాల్లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా మహా సభ ను విజయవంతం చేయవంతం చేయాలనీ ఈ రోజు కొత్తగూడ మండల కేంద్రం లోని ఆదివాసీ ల ఆశా జ్యోతి పోరాట యోధుడు కొమరం భీమ్ కూడలి లో మహా సభ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ నెల 12 వ తేదీన నిర్వహణ చేయాల్సిన ఈ మహాసభ ను అనివార్యకారణాల వల్ల తేదిని మార్పు చేస్తూ ఈ నెల 23వ తేదీన ఉదయం 11:30 నిముషాలకు హన్మకొండ లోని గిర్జన భవన్ లో నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తుడుందెబ్బ నాయకత్వం ఈ కార్యక్రమం ను విజవంతం చేసేందుకు సంసిద్ధం కావాలని రాష్ట్ర కో- కన్వీనర్ ఆగబోయిన రవి,పిలుపునిచ్చారు కార్యక్రమం లో జిల్లా కో కన్వీనర్లు కుంజ నర్సింగరావు,వాసం రవి,అలెం జంపయ్య,మండల కన్వీనర్ ఈక విజయ్ కుమార్,కో కన్వీనర్ వజ్జ రవి సిద్దబోయిన లక్ష్మి నారాయణ లు పాల్గొన్నారు.

# అతిపెద్ద విద్యుత్ కేంద్రంగా ఎదుగుతున్న రామగుండం ఎన్టిపిసి

### తెలంగాణ స్టేజ్ 2 ఏర్పాటుకు సిద్ధం -దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమ సంస్థ ఎన్టిపిసి లిమిటెడ్

### ఎన్టిపిసి సిజిఎం చందన కుమార్ సమంత

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**





తెలంగాణ ప్రాజెక్ట్ రెండవ దశకు చెందిన 800 మెగావాట్ల మరో మూడు కొత్త యూనిట్లు ఏర్పాటుకు సిద్ధంగా ఉందని దీంతో ఎన్టిపిసి రామగుండం అతిపెద్ద విద్యుత్ కేంద్రంగా ఎదుగుతుందని ఎన్టిపిసి సిజిఎం చందన కుమార్ సమంత అన్నారు. శనివారం స్థానిక మిలీనియం హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. థర్మల్ విద్యుత్ యూనిట్ల నుండి పర్యావరణానికి హాని జరగకుండా నూతన టెక్నాలజీ ఎఫ్ జి డి లను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పాదన చేయడం జరుగుతుందని అన్నారు, విద్యుత్ ఉత్పాదనలో ఎన్టిపిసి రామగుండం ముందంజలో ఉందని అన్నారు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2600 మేగా వాట్లకు చెందిన పలు యూనిట్ల నుండి 65 శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్ట్ (పి ఎల్ ఎఫ్) తో విద్యుత్ ఉత్పత్తి జరుపుతుండగా 1600 మెగా వాట్ల కు చెందిన తెలంగాణ ప్రాజెక్ట్ నుండి 73 శాతం పి ఎల్ ఎఫ్ తో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అన్నారు, ఎన్ టి పి సి వద్ద విద్యుత్ ఉత్పత్తికి సరిపడే బొగ్గు నిలువలు ఉన్నాయని అన్నారు, విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే నీటిని పొదుపుగా వినియోగిస్తున్నామని ఇందు కోసం ఎస్టీపీలను ఏర్పాటు చేశామని అన్నారు, అంతేకాక వర్షపు నీటిని నిల్వచేసి పొదుపుగా వాడుతున్నామని అన్నారు, రామగుండం ఎన్టిపిసి వద్ద తెలంగాణ ప్రాజెక్ట్ రెండవ దశకు చెందిన 800 మెగావాట్ల అధునాతన టెక్నాలజీ తో మూడు సూపర్ క్రిటికల్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు, దీంతో పాటు రిజర్వాయర్ వద్ద ప్రస్తుతం ఉత్పత్తి జరుగుతున్న100 మెగా ఓట్ల ఫ్లోటింగ్ సోలార్ తో పాటు మరో 56 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని వీటితోపాటు 120 మెగావాట్ల గ్రౌండ్ సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు, వీటితో పాటు ప్లాంట్ బిల్డింగ్ ఏరియాలలో రూఫ్ టాప్ సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు, కొత్త విద్యుత్ యూనిట్ల ఏర్పాటుతో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు, విద్యుత్ ఉత్పాదనలో రామగుండం ఎన్టిపిసి జాతీయస్థాయిలో పలు అవార్డులను అందుకుందని అన్నారు, సి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రామగుండం ఇప్పటివరకు ఈ ఏడాది 11 బిలియన్ యూనిట్లు తెలంగాణ ప్రాజెక్టు 7.6 బిలియన్ యూనిట్ల విద్యుత్ పత్తి చేసిందన్నారు. తెలంగాణ ప్రాజెక్టును రెండు యూనిట్లు 180 రోజులు 103 రోజులు ఏకదటిగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ ముందుకు పోతున్నాయి అని తెలిపారు. విలేకరుల సమావేశంలో జిఎంలు ఏకే త్రిపాటి, ఏ ఆర్ దాస్, సంపత్, సంతోష్ తివారి, కేసి సింగరాయ, హెచ్ఆర్ఏజిఎం , బిజయ్ కుమార్ సిక్దర్, డీఎస్ తివారి, ఆదేశ్ కుమార్ పాండే తో పాటు పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి పల్లి లో రైతుల క్షేత్ర ప్రదర్శన.



**తెల్కపల్లి జనవరి11(అక్షరంన్యూస్)**

మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో శనివారం రైతులు క్షేత్ర ప్రదర్శన ద్వారా మిర్చి సాగును పరిశీలించారు. రైతు అతినారపు లక్ష్మణ్ పంట పొలంలో రెండు ఎకరాలు సాగుచేసిన నన్ హేమ్స్ కంపెనీ కి చెందిన ఆర్మర్ రకం మిర్చి పంటను రెండు ఎకరాలలో సాగు చేపట్టగా మంచి దిగుబడి వస్తుంది, కంపెనీ ప్రతినిధి ముజీబ్ భాష, ఫీల్డ్ అధికారి శ్రీశైలం ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన దాదాపు 60 మంది రైతులతోనిర్వహించారు. రైతు సాగుచేసిన మిర్చిలో మొదటిసారిగా ఎకరాకు 8 క్వింటల చొప్పున దిగుబడి వచ్చింది, ఇంకా మూడు సార్లు పంట దిగుబడి రానున్నట్లు రైతు పేర్కొన్నారు, గతంలో వేరే రకాలు మిర్చి పంట సాగు చేశానని, ఈ విధంగా ఎప్పుడు దిగుబడి రాలేదని రైతు అభిప్రాయపడ్డారు, కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్మర్ రకం మిర్చి విత్తనం కొత్తగా రూపొందించినట్లు చెప్పారు, ఎకరాకు కనీసం 30 క్వింటాలు చొప్పున పంట దిగుబడి వస్తుందని తెలిపారు, ఈ రకం మిర్చి సాగును చేపట్టి రైతులు అధిక దిగులు సాధించి అభివృద్ధి చెందవచ్చు అని సూచించారు, మిర్చి దిగుబడులు మంచి షైనింగ్ , కారం కలిగి మార్కెట్లో ధర సైతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు, క్షేత్ర ప్రదర్శనలో రైతులు వేముల వెంకటయ్య, బొందయ్య, శ్రీనివాసులు, ధర్మయ్య, రామకృష్ణ, చింత వెంకటయ్య, నారయ్య తదితర రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్వాసిత గ్రామాల పాఠశాలలకు 33 వాటర్ కూలర్లు పంపిణీ చేసిన ఎన్టిపిసి

### - ఎన్ టి పి సి , సి జి ఎం ,సి. కే సమంత



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసిత గ్రామాల జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ల తోపాటు కేజీబీవీ, మోడల్ పాఠశాలలో 33 వాటర్ కూలర్లను పంపిణీ చేశారు. శనివారం ఉదయం స్థానిక ఈ డి సి ఆడిటోరియంలో ఎన్టీపీసీ సిజిఎం చందన కుమార్ సమంత జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు వాటర్ కూలర్లను అందజేశారు. ఈ సందర్భంగా సిజిఎం మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన చల్లని తాగునీటిని అందించేందుకు వాటర్ కూలర్లను అందజేస్తున్నామని తెలిపారు ,ఎన్టిపిసి ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసిత గ్రామాలకు చెందిన రామగుండం, అంతర్గామ్, పాలకుర్తి, కమాన్ పూర్ మండలాలకు చెందిన జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లు, కేజీబీవీ పాఠశాలలు, మోడల్ స్కూల్ లకు అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిఎంలు ఏకే త్రిపాటి, ఏ ఆర్ దాస్, సంపత్, సంతోష్ తివారి, కేసి సింగ్ రాయి, బిజయ్ కుమార్ సిక్ ధర్, ఏకే పాండే సి ఎస్ ఆర్ అధికారులు సూర్య, యుగంధర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఓసిపి 2 లో కార్మికులకు విశ్రాంతిభవన ఏర్పాటు చేయాలి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 11 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ పరిధిలోని ఓసిపి2లో కార్మికుల కోసం విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని కార్మికులు అధికారులకు శనివారం వినతిపత్రం సమర్పించారు. పనులు చేసి అలసిపోయిన వేళ విశ్రాంతిభవనంలో సేద తీర్చుకునేందుకు గాను తప్పకుండా విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని వారు గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణ గని మేనేజర్ రామారావు సంక్షేమ అధికారి మురళిలకు వినతిపత్రం సమర్పించారు. కార్మికుల వినతిపత్రాన్ని స్వీకరించి ఏర్పాటుకు సాయి శక్తుల కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు

### క్రాంతి జూనియర్ కళాశాలలో

## స్వామి వివేకానంద జయంతి...




**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 11 (అక్షరంన్యూస్)**

వైరా స్థానిక ఠాగూర్ విద్యా సంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 12న జరపబడుతుందని, భారతదేశ అవనత్యంని, సనాతన ధర్మాన్ని, ప్రపంచ నలుమూలల సాటిచెప్పిన మహానీయుడని, ఓటమి అనేది నిరంతరం శ్రమించే శ్రామికులను చూసి భయపడుతుందని, పవిత్రంగా ఉండటం, ఇతరులకు మంచి చేయడమే మతాలయొక్క సారాంశం అని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థలు చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్.ఎస్.ఎస్ పి.ఓ లింగారావు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, మరియు అధ్యాపకులు వేణు, మజీద్, చైతన్య,లత, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మాట్టా విపంచి, విరాజీలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..వరికొల్లి వంశీ



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ,జనవరి 11( అక్షరంన్యూస్)**

సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ కుమార్తెలు విపంచి, విరాజీల జన్మదిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, కేకు కట్ చేసి స్వీట్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు వరికొల్లి వంశీ తెలియజేశారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్యాంపు ఆధ్వర్యంలో

### దివ్యాంగుల కుటుంబానికి అండగా నేనున్నా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

### దివ్యాంగులకు బాసటగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సర్కారు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లిఅధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి బాసటగా ఉంటుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు%డ% రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ స్పష్టం చేశారు గోదావరిఖనిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిళ్లతో పాటు మరికొందరికి చెవిటి మిషన్లను అందజేశారులిసుమారు 19 లక్షలకు పైగా వ్యయంతో స్థానికంగా ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన సైకిళ్లు, చెవిటి యంత్రాలను అందిస్తున్నామని ఆయన అన్నారు. సమాజంలో అందరితోపాటు వీరిని సమానంగా చూడాలని పేర్కొన్నారు లిదివ్యాంగుల నిర్ధారణ ద్వారా పర్సంటేజీ ఆధారంగా వారికి కావలసిన పరికరాలు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఇంకా మిగిలి ఉన్న దివ్యాంగులకు వీలైనంత త్వరగా వారికి కావలసిన యంత్రాలను, సైకిళ్లను అందిస్తామని పేర్కొన్నారుఏ ఒక్కరు నిరాశ పడాల్సిన అవసరం లేదన్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు జిల్లాలలో దివ్యాంగులకు డాక్టర్ల చేత ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, అర్హులైన వారికి సర్టిఫికెట్ల ఆధారంగా ప్రభుత్వ ప్రయోజనాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం దివ్యాంగుల విషయంలో నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురి చేసిందని గుర్తు చేశారు. వారికి అండగా ఉండాలే కాని... ఇబ్బందులకు గురి చేయడం ద్వారా మనోధైర్యాన్ని కోల్పోతారని పేర్కొన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న క్యాంప్ ఆఫీసులో తనను నేరుగా సంప్రదించాలని సూచించారు. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలే పాలించే పాలకులని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ , బి డబ్ల్యు ఓ వేణుగోపాల్ రావు , రామగుండం సిడిపిఓ అలేఖ్య పటేల్, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత , డిసి పోషణ్ అభియాన్, అనిల్ కుమార్, డిసిపిఓ కమలాకర్, సిఏ సాక్కి స్వప్న, సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ జిల్లాల అధ్యక్షులు ఉన్నారు.

# జనవరి 26 నుంచి నాలుగు సంక్షేమ కార్యక్రమాల అమలు....

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి -ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో నిర్మించిన గృహ సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)**

జనవరి 26 నుంచి పేద ప్రజల కోసం నూతనంగా నాలుగు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో నిర్మించిన 80 ఇళ్ల గృహ సముదాయాన్ని ప్రారంభించి, ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి కానుకగా పేదలకు 80 డబుల్ బెడ్ రూం ఇండ్లు అందిస్తున్నామని అన్నారు. సంవత్సరం క్రితం ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని, గత 10 సంవత్సరాల సమయంలో జరిగిన అవకతవకలను సరి చేసేందుకు సంవత్సర సమయం పట్టిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు మన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇల్లు అని, రాబోయే రోజులలో వేల సంఖ్యలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చడంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతుకూలీ లకు ఆర్థిక సహాయం వంటి పథకాలపై చర్చించామని, అర్హులకు జనవరి 26 నుంచి ఈ పథకాలు అమలు అవుతాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు అందుతాయని, వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి 12 వేల రైతు భరోసా అందిస్తామని, భూమిలేని నిరు పేద కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడతలుగా అందిస్తామని అన్నారు. జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, మొదటి విడతలో ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు 3500 ఇండ్లు అందిస్తున్నామని, లబ్ధిదారుల సర్వే 90 శాతం పూర్తయిందని, గ్రామ కమిటీలు, గ్రామ సభలు పెట్టి అందరి సమక్షంలో అర్హులను ఎంపిక చేసి వారికి ఇండ్లు ఇస్తామని అన్నారు. రాబోయే రోజులలో రోడ్డు, పార్క్ నిర్మాణ పనులు ప్రారంభమవు తాయని, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఇండ్ల కోసం చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నేడు శుభ దినమని అన్నారు. భూమి లేని నిరుపేదలకు సంక్రాంతి లోపు ఇండ్లు ఇవ్వాలనే లక్ష్యంతో గత నాలుగు నెలలుగా మంత్రి తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల నేడు ఇండ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇప్పుడున్న ఇండ్లకు రోడ్డు కోసం కూడా మంత్రి రెండు కోట్లు మంజూరు చేశారని, అదే విధంగా ప్రజల కోరిక మేరకు జనవరి 20 లోపు ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజల అవసర పనులను మంత్రి వెంటపడి అధికారులతో చేయిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. మెప్మా ద్వారా మహిళలకు స్వయం ఉపాధి యూనిట్లు కూడా త్వరలో మంజూరు అవుతాయని అన్నారు. కుల, మతాలకు అతీతంగా పేదలకు ఇండ్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో లిఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,లి కాలనీలో నివసిస్తున్న ప్రజల కోసం డంపింగ్ యార్డ్ నుంచి ఇక్కడి వరకు 2 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు చివరి దశకు చేరాయని, వచ్చేవారం పనులు ప్రారంభమవుతాయని అన్నారు. కాలనీ మధ్యలో అందుబాటులో ఉన్న ఎకరం స్థలంలో 50 లక్షలతో పిల్లల కోసం ప్రత్యేక పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, , సంబంధిత అధికారులు, 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమార్, 59వ డివిజన్ కార్పొరేటర్ పట్టపోతుల లలిత రాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం..

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు..

జనవరి 26 నుంచి పేదోడు మెచ్చే నాలుగు హామీలు అమలు కాబోతున్నాయి..

ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ న్యాయం జరుగుతుంది..

ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దు..

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు..

జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తో కలిసి లబ్దిదారులకు పట్టాలు అందజేత..





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ మల్లెమడుగు గ్రామంలో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు పట్టాలు అందించారు. లబ్దిదారుల కోరిక మేరకు వారి ప్లాట్లలోకి వెళ్లి పాలను పొంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ మొదలైందని అన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి పట్టాలు అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు, గ్రామ పెద్దలు నిర్ణయం మేరకే అర్హులను గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాని వారు ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దని పేదలకు సూచించారు. మరో పదిహేను రోజుల్లో అంటే ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఇచ్చిన మాట ప్రకారం మరో నాలుగు హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు రెండు విడతలుగా ఏడాదికి రూ. 12వేలు ఇచ్చే కార్యక్రమం, భూమి ఉండి సాగు చేసుకునే ప్రతి రైతుకు ఎకరాకు ఏడాదికి రూ. 12 వేలు, అర్హులైన ప్రతి పేదవాడి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5లక్షలు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం చేకూరే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 1వ, 59వ,60వ డివిజన్ల కార్పొరేటర్లు హుస్సేన్ , నిరంజన్, బట్టపోతుల లలితా రాణితో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి పడి వ్యక్తి మృతి

ఎల్లారెడ్డి ఎస్ఐ: బొజ్జ మహేష్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 11/అక్షరంన్యూస్:**



బైక్ పై నుంచిపడి వ్యక్తి మృ తి చెందిన సంఘటన ఎల్లారెడ్డి మండల కేంద్రంలో చోటుచేసుకుంది ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ని జాంసాగర్ మండల కేంద్రంలోని గొర్గల్ గ్రా మానికిచెందిన కాశయ్య 40ఎల్లారెడ్డి పట్ట ణంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నతమ గ్రామానికి చెందిన వ్యక్తి ని పరామర్శించేందుకు శనివారం రాత్రి త న ఇంటి నుండి బైక్ పై ఎల్లారెడ్డికి బయలు దేరాడు మార్గమధ్యంలో తిమ్మారెడ్డి గ్రామ శివారులోని రామలింగంబావి దగ్గర బైక్ అ దుపు తప్పడంతో మట్టి కుప్పలపై నుంచి కిందపడిపోయాడుతలకుబలమైన గాయా లు కావడంతో అక్కడికక్కడే మృతి చెందా డు మృతుడి భార్య భారతి ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ ఐ తెలిపారు

## ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతుల కుమార్తెలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన.. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ కుమార్తెలు విపంచి, విరాజీల జన్మదిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేపించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , గుర్రం శ్రీను , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ , కాపా మహేష్, గుండ్ల వెంకటేశ్వర్లు, బుష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరుశీలించిన చైర్మెన్ మువ్వా విజయబాబు...





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి మండల పరిధిలోని వేంసూరు మండలం లో వ్యవసాయానికి ప్రధాన నీటి వనరులైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లను తెలంగాణ నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మువ్వా విజయబాబు పర్యవేక్షించారు. మువ్వా విజయబాబు చైర్మెన్ గా ఎన్నికైన తర్వాత ప్రత్యేక చొరవతో లిఫ్ట్ ల పని చేస్తున్నారు. ఎంతో కాలంగా మరుగున పడి ఉన్న లిఫ్ట్ లను సాగులోకి తీసుకొచ్చేందుకై కృషి చేసి వాటిని వాడుకలోకి తీసుకొచ్చేందుకు నిధులు మంజూరు చేయించుకున్నారు. ఎర్రసాని వారి బంజర, గూడూరు లిఫ్ట్ ల క్రింద కాలువలు పూర్తిగా దెబ్బతినంటం వలన లిఫ్ట్ లు వాడుకలోకి వచ్చిన నీటి పారుదల ఉండదని గుర్తించి రైతుల సహకారంతో శ్రీనివాస చౌదరి గారు, తుమ్మల సీతారామ్ చౌదరి , మేడా వెంకటేశ్వరరావు సొంత ఖర్చుతో ముందస్తుగా కాలువల పూడికలు తీయించ్చారు. ఈ పనులను శని వారం ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మెన్ మువ్వా విజయబాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా %×ణజ% చైర్మెన్ మువ్వా విజయబాబు మాట్లాడుతూ లిఫ్ట్ లకు సంభందించి కూడా టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని వారం రోజుల లోపు రెండు మోటార్స్ మొదలయ్యేలా పనులు జరుగుతున్నాయాన్నారు. మిగిలిన కాలువలు కూడా పూర్తిగా పూడికలు తీసుకొనేలా రైతులు చొరవ తీసుకోవాలి అన్నారు. వేంసూరు మండలం పూర్తిగా వర్షాధారం లేదా లిఫ్ట్ ల ద్వారా మాత్రమే సాగవుతుంది అని ఈ ప్రాంతం లో పుట్టి పెరిగిన వాడిని కనుక నాకు అవగాహన ఉంది అని రైతులకు తెలియచేసారు. వెంసూరు మండలంలో పూర్తి స్థాయిలో లిఫ్ట్ లను వాడుకలోకి తీసుకొచ్చి నీళ్లు అందిస్తామన్నారు.

## క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 11 అక్షరం న్యూస్:**

సంప్రదాయాలు ఉట్టిపడేలా మొదలైన ముందస్తు సంక్రాంతి సంబరాలు మహిళలకు వివిధ రకాల పోటీల నిర్వహణ విజేతలకు బహుమతులు అందజేత మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రీసెంట్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల ఆయాజ్ సీఈవో తహబిలాల్ శ్రీరాంపూర్ మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష ఎండి జబీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కొత్తకు నిదర్శనంగా రైతులు కష్టపడి పండించిన పంట ఇంటికి రావడం వల్ల సంతోషంతో ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. పిల్లలు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా వేషధారణలో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు. అందరూ సాంప్రదాయాలు సంస్కృతులకు అనుగుణంగా నైతిక విలువలతో జీవించాలని పిల్లలకు మార్గదర్శకాన్ని చేశారు. తదనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. గెలుపొందిన వారిలో ప్రథమ బహుమతి సిహెచ్ మమత సుల్తానాబాద్ ద్వితీయ బహుమతి రూ 2000 డి సౌందర్య కాల్వ శ్రీరాంపూర్ తృతీయ బహుమతి రూ 1500 ఎం మౌనిక మల్యాల ప్రోత్సాహక బహుమతి రూ 1000 టి.స్రవంతి మరియు విద్యార్థుల విభాగాలలో ప్రథమ బహుమతి బి అక్షిత, ద్వితీయ బహుమతి జి అక్షిత లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నసీర్ వైస్ ప్రిన్సిపల్ జాఫర్, ఫర్జానా,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. పిల్లలు సంక్రాతి పండుగను ప్రతిభించేల హరిదాసు, గోదా దేవి వేశాధారణ లతో,ముగ్గులు, గోబ్బేమ్మలు, గాలిపటాలు, కోడిపందాల నమూనాలు,సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# నిబంధనలకు విరుద్ధంగా నడిచే బస్సులపై ఆర్టిఏ కొరడా

**రంగారెడ్డి ఉప రవాణా శాఖ అధికారి సదానందం**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 11 / అక్షరం న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా నడిచే బస్సులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల పై మూడు రోజులుగా దాడులు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇప్పటివరకు 160 ప్రైవేట్ బస్సులపై కేసు నమోదు చేశామన్నారు. వివిధ ట్రావెల్స్ కు చెందిన బస్సులు సీజ్ చేసినట్లు వివరించారు. రాజేంద్రనగర్ ఆరంఘర్ చౌరస్తా వద్ద ప్రైవేటు ట్రావెల్స్ తనిఖీలు చేసి ఇప్పుడు 16 బస్సులపై కేసు నమోదు చేసామన్నారు. ఆరంజ్ ట్రావెల్స్ బస్సు సీజ్ చేశామన్నారు. సంక్రాంతి ఫెస్టివల్ సందర్భంగా ప్రయాణికుల నుండి అధిక చార్జస్ వసూలు చేస్తున్న వాటి పైనే దృష్టి పెట్టామన్నారు. పర్మిట్ మించి ప్రణికులను అలో చేయడం, తెలంగాణకు టాక్స్ ఎగ్గొట్టడం, ప్రయాణికుల లిస్ట్, ప్రయాణికుల ఇక్కట్లపై దృష్టి సారించమని అన్నారు చెన్నై, తిరువంతపురం, పాండిచ్చేరి, మంగళూరు, మైసూరు, కన్యాకుమారి బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తున్న బస్సులను తనిఖీలు చేస్తున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు.

# బాధిత గీత కార్మికుడి కుటుంబానికి 'గోపా' ఆర్థిక సాయం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) జనవరి 11: ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి శుక్రవారం మృతి చెందిన మండల కేం ద్రానికి చెందిన మల్కపురం మహేందర్ అనే గీత కార్మికుడి కుటుంబానికి గోపా(గౌడ ఆఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియే స్టేషన్) ఆధ్వర్యంలో శనివారం రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. అంతకు ముందు మృతి చెందిన మహేందర్ చి త్రపటానికి గోపా నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో గోపాజిల్లా అధ్యక్షుడు మేకపోతుల అంజనేయులు, మండల అధ్యక్షుడు పుల్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి గైని శ్రీనివాస్, కోశాధికారి ముప్పిడి శ్రీనివాస్, మాజీ ఎంపిపి వై.కుమార్ గౌడ్, మల్కపురం లక్ష్మయ్య, కోళ్ల రవి, కుర్ర సురేందర్, అంజయ్య, శ్రీకాంత్, యాకయ్య, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల పైన మున్సిపల్ అధికారుల దౌర్జన్యం సరైనది కాదు :

**నల్లగొప్పుల హరీష్ గౌడ్**





రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 11 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ లో జరిగిన ఈ సంఘటన చాలా బాధాకరం, దురదృష్టకరమని నల్లగొప్పుల హరీష్ గౌడ్ అన్నారు. చిరు వ్యాపారస్తులు మీద అధికారులు జులూమ్ చూపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు పేదల పట్ల ఈ విధంగా అధికారులు ఎలా ప్రవర్తిస్తారని ప్రశ్నించారు. ఈ విధంగా జులూము చూపించడం ఎంతవరకు సమంజసం, కనీసం వారి సామాగ్రిని ఖాళీ చేసుకునే వెసులుబాటు సమయం ఇవ్వకుండా తెల్లవారుజామున 4 గంటల సమయంలో లక్షల విలువ చేసే సామాన్లు నాశనం చేసి, వారి పొట్ట మీద కొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. వారికి కనీసం ముందుగా నోటీసులు ఇచ్చి, ఖాళీ చేయడానికి కొంత సమయం ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. కోట్ల రూపాయలు దండుకునే బడా బాబులకు వత్తాసు పలుకుతూ.. పొట్టకూటి కోసం చిరు వ్యాపారాలు చేసుకునే వారిని ఈ విధంగా భయభ్రాంతులకు గురి చేస్తూ, నిర్దాక్షిణ్యంగా వారి వ్యాపారాల మీద, వారి జీవితాల మీద దెబ్బ కొట్టడం సమంజసంగా లేదన్నారు. కార్పొరేషన్ లో అనేక అక్రమ నిర్మాణాలు, కబ్జాలు జరుగుతున్నవనీ, వాటి మీద కూడా ఇదేవిధంగా పోలీసు ప్రొటెక్షన్ తీసుకొని మీ అత్యుత్సాహాన్ని చూపిస్తే బాగుంటుందన్నారు. ఈ చిరు వ్యాపారస్తులకు కనీసం ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా ఉండని. మరి వీరిని ఏ ప్రభుత్వం, ఏ అధికారులు, ఏ నాయకులు ఆదుకుంటారనీ ప్రశ్నించారు.

# సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 11: రాష్ట్ర ప్రభుత్వం చేనేత, మగ్గం కార్మికుల సంక్షేమం కోసం రూ.168 కోట్లు కేటాయిం చేనేత రంగానికి పెద్ద పీట వేసినందుకు మండలంలోని కంచనపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం నాయకులు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకుడు రాపోలు రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ కారంపూడి వెంకటనర్సు, లక్ష్మీనారయణ, అమృతం అంజయ్య, సుధాకర్, రవి, అశోక్, కుమార్, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం

**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ**



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 11(అక్షరం న్యూస్):

మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయని హనుమకొండ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ అన్నారు. శనివారం మండలంలోని ముల్కనూరులో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో యువత నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. విద్యతో పాటు, క్రీడల్లో యువత రాణించాలని ఆకాంక్షించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జక్కుల అనిల్, గజ్జల రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వడ్డెర ఓబన్న 207వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 11/ అక్షరం న్యూస్ : పట్టణంలోని ఐటిడిఏ రోడ్ లో భద్రాచలం వడ్డెర కార్మిక సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న 207 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పూలు చల్లి నివాళులర్పించారు.అనంతరం వడ్డెర కార్మిక సోదరులకు వడ్డెర ఓబన్న జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ కలిసికట్టుగా ఐక్యంగా ఉండి ప్రభుత్వాల నుంచి వచ్చే రాయితీలు పొందాలని. హక్కులు సాధించాలని అన్నారు..దేశ స్వతంత్ర పోరాటంలో వడ్డెర ఓబన్న పాత్ర చాలా గణనీయమైందని అన్నారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ,బద్ది బాబి, వడ్డెర కార్మిక సంఘం నాయకులు గుంజా చెన్నకేశవ, గుంజ లక్ష్మణ్ బాబు,సాయి, రామకృష్ణ, మల్లయ్య తదితరులు ఉన్నారు

# వివేకానంద స్వామి మఠం నందు కార్యవర్గంతో సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 11/ అక్షరం న్యూస్ : రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు దమయంతి ఆధ్వర్యంలో రేపు జరగబోవు స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకుని వివేకానంద స్వామి మఠం నందు కార్యవర్గంతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు రేపు జరగబోవు స్వామి వివేకానంద జయంతిని స్థానిక మఠం నందు సమీక్షించి అందుకుగాను ముఖ్యఅతిథిగా భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మరికొంతమంది ప్రముఖుల్ని ఈ యొక్క కార్యక్రమానికి ఆహ్వానించామని తెలుపుతూ..స్వామి వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువజన ఉత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించటం గర్వించదగ్గ అంశమని, ఈ కార్యక్రమంలో యువకులు విశిష్ట సంఖ్యలో పాల్గొనాలనితెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, సుబ్బరాజు రాంబాబు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా ఈవో రమాదేవి ని కలిసిన ఆల్ పెన్షనర్స్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 11 /అక్షరం న్యూస్ : శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నందు ఈవో శ్రీమతి రమాదేవి ని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డివిజన్ కమిటీ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆల్ పెన్షనర్స్ 2025 సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను వారికి అందజేసి అనంతరం రమాదేవి కి పుష్పగుచ్చమిచ్చి సాలువలతో సన్మానించడం జరిగింది. అనంతరం ఈవో రమాదేవి పెన్షనర్లను ఉద్దేశించి ఉద్దేశించి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అయిన మీకు స్పెషల్ దర్శనం తప్పనిసరిగా చేయిస్తామని అన్నారు .అనంతరం అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మరియు పెన్షనర్లు ఈవో రమాదేవి స్వామివారికి ఆమె చేసే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కేఎస్ ఎల్వీ ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఎస్ రాజబాబు, డివిజన్ సంఘ అడ్వైజర్ మరియు నాయకులుమాదిరెడ్డి రామ్మోహనరావు, ఉపాధ్యక్షులు జి మురళి కృష్ణ జిల్లా కౌన్సిలర్ అక్కయ్య, కార్యవర్గ సభ్యులు ఐలయ్య, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. వీరభద్రరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏ ఎస్ పి విక్రాంత్ చేతులు మీద బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలికి వసుధ చేయూత



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / జనవరి 11/ అక్షరం న్యూస్ : హెూంగార్డు ఎం. సత్యనారాయణ సతీమణి, బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలు ఎం రమ కు వసుధ ఫౌండేషన్ చేయూతనందించింది. అత్యవసరంగా ఆమెకు చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ ను ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇందుకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సానుకూలంగా స్పందించి రూ.10,000 చెక్ రూపంలో అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస రాజును కోరారు. ఈ క్రమంలో కు ఇందుకు సంబంధించిన చెక్కును ఆమె భర్త హెూంగార్డు సత్యనారాయణ కు భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యా వైద్య రంగాలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో సైతం ఇటువంటి సేవలను మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు. బ్రెయిన్ స్టోక్ బాధితురాలు రమ కు వసుధ ఫౌండేషన్ ఇప్పటికే రూ.20 వేలు చికిత్స కోసం అందజేయగా రెండో విడతగా రూ 10 వేలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పివీ సత్యనారాయణ, ఎస్కే షరీఫ్ పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో అంబారాణి అంటిన సంక్రాంతి సంబరాలు...



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 11/ అక్షరం న్యూస్ : పట్టణంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాని అంటాయి. సంక్రాంతి యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యత విద్యార్థిని విద్యార్థులకు తెలిసే విధంగా భోగిమంటలు వేసి రంగవల్లి పోటీలు నిర్వహించి చిన్నారులకు భోగి పండ్లు పోసి గాలి పతంగిలు ఎగిరేసి ఉత్సాహ వాతావరణంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన ఘడియలను మకర సంక్రాంతిగా పిలుస్తారని ఇటువంటి మకర సంక్రాంతి దేశానికి వెన్నుముక్కగా నిలిచే రైతుల పండగగా గౌరవించాలని కోరారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అనేక ప్రాంతాలలో ఈ సంక్రాంతి సందర్భంగా అనేక రకాల క్రీడాలు నిర్వహించి మన సంస్కృతి సంప్రదాయాలను నేటితరం యువతకు తెలిసే విధంగా కృషి చేస్తారని గుర్తు చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో మన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన ప్రతి వేడుక విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అనంతరం నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలలో విద్యార్థిని విద్యార్థులు ఆడి పాడి ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు.....

**-ఎక్సలెంట్ భాష హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు....**

భద్రాద్రికొత్తగూడెం,పినపాక,జనవరి 11(అక్షరంన్యూస్):పినపాక మండలం లోని బయ్యారం క్రాస్ రోడ్లోని ఎక్సలెంట్ భాష హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చెడుకు స్వస్తి పలుకుతూ మంచిని ఆహ్వానిస్తూ విద్యార్థినీ విద్యార్థుల నడుమ పైకెగిసిన భోగి మంటలు....పచ్చని మామిడాకు తోరణాలు బంతి చామంతుల గూభలింపులు , రంగు రంగుల ముగ్గులు, ముగ్గుల్లో గొబ్బిళ్లు, కొత్త బియ్యం కలపోతలు , సాంప్రదాయానికి అద్దం పట్టే వస్త్రధారణ లో పిల్లలు ఇదంత ఎక్కడో అనుకుంటే పొరపాటే ఎంతో ప్రతిష్టాత్మకంగా గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్న ఎక్సలెంట్ భాష హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా విద్యార్థులు రంగు రంగుల కలర్స్ తో చక్కని కళాత్మకమైన ముగ్గులు వేసి అలరించి,సంబరాలు జరుపుకున్నారు.సంక్రాంతి పండుగ, ముత్యాల ముగ్గుల, గంగిరెద్దుల ఆటల సందళ్లతో, హరిదాసు కీర్తనలతో ముందస్తు సంక్రాంతి సంబరాలు.ఈ సందర్భంగా భోగి పండుగ ప్రాముఖ్యత గురించి ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్ షరీఫ్ విద్యార్థులకు తెలియజేశారు.ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినీలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ఎండి ఖాదర్, ఎండి యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఎండి యాకూబ్ షరీఫ్, నర్సారెడ్డి, బండారు బండారు నరేంద్ర , ప్రిన్సిపాల్ అంకం సురేష్, సీనియర్ ఉపాధ్యాయురాలు వలసల మోహన్, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## మున్నూరు కాపులు ఐకమత్యంతో ముందుకు సాగాలి..

**రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ జనవరి

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)

మున్నూరు కాపు కులస్తులు ఎలాంటి విభేదాలు లేకుండా ఐకమత్యంతో ముందుకు సాగాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం పినపాక నియోజకవర్గం పరిధిలోని మణుగూరులో నూతనంగా నిర్మించనున్న మున్నూరు కాపు కళ్యాణ మండపానికి శంకుస్థాపన సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో పాటు లికొత్వాలలి పాల్గొన్నారు. మున్నూరు కాపు నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించి, సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. మున్నూరు కాపులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని అందుబాటులో ఉండి వారికి తన వంతు సహకారం అందిస్తానని లికొత్వాలలి అన్నారు. పాయం కొత్వాల లను సన్మానించిన మున్నూరు కాపు సంఘం- ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం ను డీసీఎంఎస్ చైర్మన్ లికొత్వాలలి ను శాలువా, బొకేల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి 36వ వర్ధంతి



పెద్దపల్లి జిల్లా/ ముత్తారం /జనవరి 11 (అక్షరం న్యూస్): దివంగత మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి 36వ వర్ధంతి వేడుకలను ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా ఆయన సోదరుడు , బిఆర్ఎస్ పార్టీ మండల శాఖఅధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలసి అయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాలులు అర్పించారు. ఓడేడ్ సర్పంచ్ గా సేవలందిస్తున్నా ప్రభాకర్ రెడ్డి ని 11 జనవరి 1989 నాడు ఉమ్మడి వరగంల్ జిల్లా చిట్యాల మండలం కాలువ పల్లి వద్ద గల తన వ్యవసాయ భూమిలోని పంటను చూడడానికి వెళ్లిన ప్రభాకర్ రెడ్డిని మావోస్టులు తుపాకులతో కాల్పులు జరిపి ఎన్ కౌంటర్ చేయగా దుర్మరణం చెందారు. ఈ సందర్భంగా అయన ఓడేడు గ్రామానికి చేసినా సేవలు మరువలేనివని ఒక మంచి నాయకుడిని గ్రామం కోల్పోయిందని పలువురు రాజకీయ నాయకులు, ప్రజలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సబ్యులు పోతుపేద్ది రమేష్ రెడ్డి, రాజేష్ రెడ్డి , చందుపట్ల రమణ కుమార్ రెడ్డి ,పోతుపెద్ది రమణరెడ్డి లతో పాటు మండల స్థాయి నాయకులు మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి , మాజి వైస్ యంపిపి సుదాటి రవీందర్ రావు ,మాజీ సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు నూనే కుమార్, మాజీ సర్పంచ్ లు ఓడ్నాల రాజు, ఇల్లందుల అశోక్ , నాంసాని సమ్మయ్య ,శేరు స్వామి , నరేండ్ల రమేష్ ,గ్రామస్తులు పాల్గోన్నారు.

## కోల్ ఇండియా క్యారం ఛాంపియన్ శివ లతా ఆత్మహత్య



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ సింగరేణి ఆర్ జి త్రీ లో ఎస్ అండ్ పిసి గార్డుగా పనిచేస్తున్న శివప్రతాప్ శుక్రవారం రాత్రి జనగామ సమీపంలోని మిలీనియం హాల్ వెనుక చెట్ల వద్ద ఆత్మహత్య చేసుకున్నారు. శుక్రవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో గాలింపు చర్యలు చేపట్టగా అతని శవం కనిపించింది. ఆత్మహత్యకు ఆర్థిక పరిస్థితులు కారణంగా తెలియ వస్తుంది. శివ ప్రతాప్ కు కూతురు కొడుకు భార్య ఉన్నారు. గోదావరిఖనిలోని లేబర్ కోర్టు ఎదురుగా సింగరేణి క్వార్టర్లు ఆయన నివసిస్తున్నారు. శివ ప్రతాప్ క్యారమ్స్ లో మంచి ప్రావీణ్యత సాధించి కోల్ ఇండియా స్థాయిలో అనేక పథకాలు సాధించారు. సింగిల్స్ డబుల్ క్యారమ్స్ పోటీల్లో ఆయన డివిజన్ స్థాయి కంపెనీ స్థాయి నుంచి కోల్ ఇండియా స్థాయికి ఆయన అనేకసార్లు ఎంపికయ్యారు. క్యారమ్స్ లోనే కాకుండా ఫుట్బాల్ బాస్కెట్బాల్ క్రికెట్ చెస్ టేబుల్ టెన్నిస్ క్రీడల్లో కూడా ఆయన అనేకసార్లు కంపెనీ స్థాయికి ఎంపికయ్యారు. నిత్యం క్యారమ్స్ ప్రాక్టీస్ చేసే ప్రతాప్ మృతి పట్ల క్యారం క్రీడాకారులు తీవ్ర దిగ్భ్రాంతి కూడా అయ్యారు. ఆయన మృతికి ప్రసాద్ రాజశేఖర్ కొమ్ము రవి పల్లె శంకరయ్య ఎం నరసయ్య డెక్కు శ్రీనివాస్ బేగంపేట్ రాజయ్య బాబురావు విజయ్ రామ శంకర్ మనోహర్ రావు భూపాల్ పల్లి మందమర్రి శ్రీరాంపూర్ క్రీడాకారులు సంతాపం ప్రకటించారు.

## మంత్రి పొంగులేటి సౌజన్యంతో ముగ్గుల పోటీలు..

- **ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో**
- **జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి మాధురి..**
- **ఒక్కో మండలం నుంచి 500మందికి పైగా మహిళలు హాజరు...**




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ / తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఒక్కో మండలం నుంచి 500 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పండుగకి రెండు రోజుల ముందే ఆయా మండలాల్లో పండుగ కోలాహలం కనిపించింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి హాజరై బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకీ పార్టిసిపేషన్ బహుమతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు రెండు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం రండి...


- **సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణ పై మంత్రి పొంగులేటి అసంతృప్తి..**
- **కల్లూరు మండలం నారాయణపురానికి ఆదివారం వచ్చి కలవాలని సిబ్బందికి ఆదేశాలు...**



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరంన్యూస్)

పాల్వంచ : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచలోని సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాల్వంచ పర్యటనకు శనివారం వచ్చిన ఆయన కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎంఎల్ఏలతో కలిసి గెస్ట్ హౌస్ కు వచ్చారు. ఈ సందర్భంలో అక్కడ సిబ్బంది చేసిన ఏర్పాట్లను చూసి అసహనం వ్యక్తం చేశారు. గదులు శుభ్రంగా లేకపోవడం, నిర్వహణలో లోపం ఉండటంతో అక్కడ ఉన్న సిబ్బందిని పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయాన్నే కల్లూరు మండలం నారాయణ పురం గ్రామంలోని తన నివాసానికి సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణ అధికారులు, సిబ్బంది అందరూ రికార్డ్స్ తీసుకుని హాజరు కావాలని ఆదేశించారు.

## ఢిల్లీలో సాఫ్ట్ వేర్ ఇంజనీరు ఉద్యోగం సంపాదించిన సూదా ప్రియాంకకు శుభాకాంక్షలు తెలిపిన అన్నారుగూడెం నాయకులు..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 11 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ నాయకులు సూదా హనుమంతరావు, ధనలక్ష్మి దంపతుల కుమార్తె ప్రియాంక సాఫ్ట్ వేర్ ఇంజనీరు ఉద్యోగం సంపాదించింది. ఈ సందర్భంగా ఢిల్లీలో ఉద్యోగం నిమిత్తం వెళుతున్న సందర్భంగా ప్రియాంకకు గ్రామ కాంగ్రెస్ నాయకులు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు (కె.వి), పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు(ట్రాక్టర్), సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య ఆమెకు స్వీట్లు తినిపించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. చిన్ననాటి నుండి మంచిగా చదువుకొని తల్లిదండ్రులతో పాటు గ్రామానికి మంచి పేరు తెచ్చిన సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా, గోవిందు సురేష్, కోసూరు రామారావు తదితరులు ఉన్నారు.

## భద్రాద్రి పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలు లేవు

- **ఆర్భాటంతో ఇచ్చారు తప్ప ఉండే అవకాశం లేదు**
- **దాదాపు నెలరోజులు కావస్తున్న కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం...**
- **ఎటువంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా అంత హడావిడిగా ఎందుకు ఇచ్చినట్టు...**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 11/ అక్షరం న్యూస్ : భద్రాచలం పట్టణంలో ప్రభుత్వం అధికారులు హడావిడిగా వరద బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు, క్యాన్సర్ బాధితులకు, వితంతువులకు, కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు మూడు రంగుల జెండా కలర్ వేసి ఈ ప్రభుత్వం ఇచ్చినట్టు ఆర్భాటం తప్ప ఎటువంటి కనీస సౌకర్యాలు లేవని ప్రజలు నివాసం ఉండడానికి వీలుగా లేవని. కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు ఏ విధంగా ఉండాలని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో. కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు విమర్శించారు.

ఎటువంటి సౌకర్యాలు కల్పించుకుంటూ అంత హడావుడిగా ఇల్లు ఎందుకు ఇచ్చినట్లు అని ప్రశ్నించారు..కనీసం విద్యుత్తు త్రాగునీరు సౌకర్యాలు లేకుండా ప్రజలు ఏ విధంగా నివాసం ఉంటారో ప్రభుత్వం చెప్పాలని అన్నారు.ఇప్పటికైనా డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పక్షాన ప్రభుత్వానికి ఏమైనా ప్రేమ ఉంటే సంక్రాంతి పండుగ లోపు కనీస సౌకర్యాలు కల్పించాలని. డబల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చిందని ఆనందపడాలోఉండడానికి వీలు లేదు అని బాధపడాలో అర్థం కాని స్థితిలో లబ్ధిదారులు ఉన్నారని అన్నారు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయపోతే లబ్ధిదారుల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందని అన్నారు.

## సంక్రాంతి ఉత్సవాలు మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతీక




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 11 / అక్షరం న్యూస్ : సంక్రాంతి ఉత్సవాలు మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతీక అని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కార్తీక్ రెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితి మణికొండ మహిళా విభాగం అధ్యక్షురాలు రూపారెడ్డి ఆద్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు శనివారం కే.పీ.ఆర్ కాలనీ రోడ్డు నంబర్ 7 లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేత రిటైర్డ్ ప్రొఫెసర్ సుధా మాధవి, ముఖ్య అతిథీగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డిలు పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రమ్యా రూ. 5000, రెండవ బహుమతి లతా రూ. 3000, మూడవ బహుమతి సంధ్యా రూ. 2000, కంసోలేషన్ ప్రైజెస్ విజయ, వనజలకు అందజేసారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు మన పూర్వీకులు మనకు నేర్పిన గొప్ప సాంస్కృతిని నేర్పుతోందని అన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, మణికొండ బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధనరాజ్, ఉపేందర్ నాథ్ రెడ్డి, గుట్టమీది నరేందర్, ఏర్పుల శ్రీకాంత్, అందె లక్ష్మణ్ రావు, ధర్మపురి సుమనళిని, అన్షు, తదితరులు పాల్గొన్నారు.

## టియస్ మెసా కార్యక్రమానికి బాన్సు వాడ డివిజన్ నాయకులు



మద్నూర్ / జనవరి 11(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

తెలంగాణ మైనారిటీ ఉద్యోగుల సంఘం(టియస్ -మెసా ) రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ అహ్మద్ ఆధ్వర్యంలో శనివారం రోజున హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీలో జరిగే మైనార్టీ ఉద్యోగుల సంఘం కార్యక్రమానికి బాన్సువాడ డివిజన్

టిఎస్ మెసా(తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్) బాన్సువాడ యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది . యూనియన్ నాయకులు తమ ఉద్యోగుల సమస్యల గురించి మీటింగ్ ద్వారా రాష్ట్ర స్థాయి నాయకుల దృష్టికి తీసుకోవెల్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్టేట్ మైనారిటీ ఉద్యోగం అసోసియేషన్ బలోపేతం కోసం ప్రతి ఒక్కరికి అవగాన కల్పించి బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ వహాబ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ హాజీ, కోశాధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్, యూనియన్ సభ్యులు ఖలీల్, మొహమ్మద్ అక్బర్, అమెర్, బాబు ఖాన్ , అబ్రార్, మసూద్, హాఫీస్ , సయ్యద్ ఇమ్రాన్, బిలాల్ ,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి...



పెద్దపల్లి జిల్లా /ముత్తారం/ జనవరి 11( అక్షరం న్యూస్):
ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన పోలం లచ్చమ్మ (90) సంవత్సరాలు గల వృద్ధురాలు అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మృతి చెందగా మిత్రురాలి కుటుంబాన్ని పరామర్శించి, మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత నెల రోజుల క్రితమే మృతురాలి కొడుకు రాజయ్య మృతి చెంది దుఃఖంలో ఉన్న ఆ కుటుంబం మళ్లీ వృద్ధురాలి మృతితో శోక సంద్రంలో మునిగిపోయింది. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ఓదార్చి, ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా 25 కేజీల బియ్యంతో పాటు రెండు వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నారెడ్ల రమేష్, ఎండి రహీముద్దీన్, బెల్లంకొండ సుమన్ తో పాటు ఉన్నారు.

## సమాజంలో పాత్రికేయుల సేవలు మరువలేనివి

**ఎల్లారెడ్డి డిఎస్ పి: శ్రీనివాసులు**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 11/అక్షరంన్యూస్:సమాజంలో పాత్రికేయుల సే వలు మరువలేనివని ప్రజాసమస్యలను వె లికితీయడంలో పత్రికలు కీలకపాత్ర పోషి స్తాయనిఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులుఅ న్నారు శనివారం పట్టణంలోని డిఎస్ పి కార్యాలయంలో ప్రజాకలం దినపత్రిక 20 25 నూతన సంవత్సర క్యాలెండర్ ను తన చేతిలో మీదుగా ఆవిష్కరించారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్ర భుత్వానికి మధ్య పత్రికలు వారధిగా నిలు స్తాయని పేర్కొన్నారు ప్రజా సమస్యలను వార్తలరూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్లి వాటి పరిష్కారానికి నిరంతర కృషి చేసే జర్నలిస్టులు ప్రశంసనీయులని అన్నారు స మాజంలో నిత్యంజరిగే సంఘటనలను వా ర్తల రూపంలో ప్రచురిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు తీ సుకొని వెళ్లడమే జర్నలిజం నైజమని అ న్నారు సమాజాభివృద్ధికోసం ప్రజా సమస్య ల పరిష్కారం కోసం పాటుపడే జర్నలిస్టుల కు ప్రజలందరూ సహకరించాలని సూచిం చారుఈ కార్యక్రమంలో స్థానిక ఎస్పై బొజ్జ మహేష్ ప్రజాకలం దినపత్రిక ఎల్లారెడ్డి ఆర్ సి గోనె శ్రీకాంత్ సీనియర్ ఎలక్ట్రానిక్ మీడి యా రిపోర్టర్ యశ్వంత్ పవార్ పోలీసు సి బ్బంది ప్రేమ్ సింగ్ అనిల్ తదితరులు పా ల్గొన్నారు

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 10 / అక్షరం న్యూస్
ఝరాసంగం మండల ఎస్ఐ నరేష్ కుమార్ చేతుల మీదుగా శ్రీ కేతకీ రజక సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎండి ముల్తానీ కాంగ్రెస్ నాయకులు అభిలాష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మజర్అహ్మద్, పరమేశ్వర్, బాగప్ప,శివన్న,గోపాల్,అమృతం,రజక సంఘం నాయకులు శ్రీశైలం, కృష్ణ,రాజు,నరేష్, శివకుమార్ ,ఎల్గొయి రాజు, నాగభూషణం, రవి,యాదగిరి, , శ్రీయాంక్ డిజిటల్స్ నర్సింహ మరియు తదితరుల పాల్గొన్నారు.

## జహీరాబాద్ జడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 10 / అక్షరం న్యూస్
జహీరాబాద్ శాసన పరిధిలోని ఝరసంఘం మండలం జీర్ణపల్లి గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో శుక్రవారం ముందుగానే సంక్రాంతి సంబరాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు రంగురంగుల ముగ్గులతో అందరినీ ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు నిర్వహించిన ఈ రంగోలి కార్యక్రమంలో ముగ్గులు వేసిన చిన్నారులకు గిఫ్టులు అందించారు.

## మల్కన్ పాడ్ పంచాయతీ ఏర్పాటుకు సన్నద్ధం




సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / జనవరి 10 / అక్షరం న్యూస్
న్యాల్కల్ మండలంలో మరో నూతన గ్రామపంచాయతీ ఏర్పా టుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇప్పటికే మండలంలో 37 జీపీలు ఉండగా గతేడాది తాట్ పల్లిని కొత్త పంచాయతీగా ఏర్పాటు చేశారు. తాజాగా మల్కన్ పాడ్ గ్రామాన్ని కొత్త జీపీ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశారు. మల్కన్ పాడ్ గ్రామంలో 223 మంది పురుషులు, 231 మంది స్త్రీలు ఉన్నారు. కొత్త జీపీతో స్థానికుల ఆశలు చిగురిస్తున్నాయి.

## జహీరాబాద్ లో ప్రారంభమైన మోగా ఉచిత వైద్య క్యాంపు



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 10 / అక్షరం న్యూస్
జహీరాబాద్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో నెంబర్ 5 స్కూల్లో శనివారం బిగ్ టీవీ ఆధ్వర్యంలో జహీరాబాద్ బాలాజీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించి ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా డాక్టర్లు రోగులకు ఉచితంగా పరిక్షించి ఉచితంగా రోగులకు తగు మందులు ఇవ్వడం జరుగుతుంది.

## శ్రీ క్రోధి నామ సంవత్సర పుష్యమాసము



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 10 / అక్షరం న్యూస్
శ్రీ క్రోధి నామ సంవత్సర పుష్యమాసము శుద్ధ పౌర్ణమి తేదీ 13 /1/ 2025 రోజు ఉదయం 11: 45 నిమిషములకు మధ్యాహ్నం 2:30 గంటలకు లోక కళ్యాణార్థమై రోజు ప్రజల యొక్క బాధ నివారణార్థం కుడంబల్ ఆయిగారు సంకల్పిం చిన ప్రతి సంవత్సరాను సారము లోకకళ్యాణార్థము శ్రీ వేణు భట్ మహారాజు ఆధ్వర్యంలో శ్రీ భవాని మాతయజ్ఞము చేయబడును మరియు శ్రీ క్రోధి నామ సంవత్సరం బహుళవిదియ శుక్రవారం తేదీ 31 /1/25 రోజున మధ్యాహ్నం ఒంటి గంట అయిదు నిమిషములకు వృషభ లగ్నం నందు యంత్రా మరియు ధ్వజస్తం ప్రతిష్టాపన కార్యక్రమము జరుగును కావున భక్తులెల్లరు సకాలములో అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమంలో తను, ,మన ,ధనములతో సేవ చేసి తీర్థప్రసాదాలను స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాం అని అన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు





సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం/ జనవరి 10 / అక్షరం న్యూస్
తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2025 - 26 విద్యా సంవత్సరానికి 6 వ తరగతిలో 100 సీట్లు, 7 వ తరగతి నుంచి 10వ తరగతులలో ఖా ళీగా ఉన్న సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని పాఠశా ల ప్రిన్సిపల్ తేనావతి తెలిపారు. జనవరి 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 తేదీ వరకు ఆన్లైన్లో ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఓ సి, విద్యార్థులకు రూ. 200 రుసుము బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్సీ, ఈడ బ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125 చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు చే సుకున్న వారికి ఏప్రిల్ 13వ తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుం దని ప్రిన్సిపాల్ అన్నారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గం టల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని 7వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పరీక్ష ఉం టుందని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఆటలలో గెలుపోటములు సహజం..



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 10 / అక్షరం న్యూస్
ఆట పోటీలలో గెలుపోటములు సహజమని ఎవరు మనస్పర్థలు లేక శాంతి యత వాతావరణం లో స్నేహపూర్వకంగా క్రికెట్ మ్యాచ్ ఆడాలని జిబి గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ పాస్టరేట్ కమిటీ సభ్యులు అన్నారు..
జహీరాబాద్ నియోజకవర్గ జహీరాబాద్ పట్టణ కేంద్రం లో మెథడిస్ట్ రూరల్ హై స్కూల్ గ్రౌండ్ నందు నిర్వాహకులు ఇజ్రాయెల్ బాబీ ఆధ్వర్యంలో 5 రోజులకు గాను డే అండ్ నైట్ కొనసాగే రెవరెండ్ జిబి గార్డెన్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం మధ్యాహ్నం జిబి గార్డెన్ మెమోరియల్ సెంట్రల్ చర్చ్ పాస్టరేట్ కమిటీ సభ్యులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు... మొదటి రోజు మొదటి మ్యాచ్ హుగ్గెల్లి మరియు దిగ్వాల్ నడుమ కొనసాగగా హుగ్గెల్లి విజయం సాధించింది. 2వ మ్యాచ్ ఇప్పపల్లి మరియు విద్యుత్ శాఖ జహీరాబాద్, 3వ మ్యాచ్ పీబిసి కాలనీ జహీరాబాద్, కానపూర్ కోహిర్ నడుమ హోరా హోరీగా కొనసాగింది.. ఈ కార్యక్రమంలో జిబి గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ పాస్టరేట్ కమిటీ సభ్యులు సత్యనందం, రాజారావు, దేవదాస్, ప్రదీప్, జోన, నిరంజన్, అశోక్, మరియు అమృత్ అల్లీపూర్, సామెల్, రాజు,ప్రవీణ్, యోహాన్, మోహన్, నాతాన్, జోన నరేష్, ప్రవీణ్,లావన్, వింకుల్, ప్రవీణ్ జోన్స్, నవీన్ చింటూ,బాబీ,స్వరాజ్, కరన్ అల్లీపూర్, కే. నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి..



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 10 / అక్షరం న్యూస్
జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం రోజు అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య( ఏ ఐ ప్ డి స్) జిల్లా ఇన్చార్జి టి కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ జయప్రదం చేయాలని ఈనెల 22, 23 హనుమకొండలో నిర్వహించడం జరుగుతుంది కావున విద్యార్థులు తరలిరావాలని కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టి. కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక విద్యార్థి ఉద్యమాలు చేసి విజయాలు సాధించినామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు అరుణ్. సురేందర్. రవి. అఖిలేష్. ప్రణీత్. తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణక సాధనకై బయలుదేరిన మాదిగ మేధావులు




సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 10 / అక్షరం న్యూస్
సంగారెడ్డి జిల్లా కేంద్రం నుండి ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లో ఠాగూర్ ఆడిటోరియంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభకు సంగారెడ్డి జిల్లా మాదిగ మేధావి ప్రతినిధులు హైదరాబాద్ తరలి వెళ్లారు ఎన్నో సంవత్సరాలుగా వర్గీకరణ పేరుతో కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు గత సంవత్సరం ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరించి అందరికీ సమన్యాయం చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉందని సుప్రీంకోర్టు కరాఖండితంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తప్పనిసరిగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరించి అంటరాని వారిలోనే మరింతగా వెనుకబడిన అతిపెద్ద జనాభా గల సమూహమైన మాదిగలు సామాజిక న్యాయం కోసం తమ గొంతు వినిపించడం కోసం ఉద్యమానికి నడుం బిగించారు. అయినను ప్రభుత్వము ఇంకా ఆలస్యం చేయడము తగదు అందువలన మాదిగ జాతి బుద్ధి జీవులు సంఘీభావ సభకు భారీ సంఖ్యలో హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల నర్సింలు మాదిగ రాష్ట్ర నాయకులు కుర్రి చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ స్వామినాథ్ డాక్టర్ మారుతి మాదిగ వరప్రసాద్ మాదిగ అనిల్ మాదిగ శ్రవణ్ కుమార్ దుర్గయ్య , చంద్రయ్య రాములు , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణక సాధనకై బయలుదేరిన మాదిగ మేధావులు



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 10 / అక్షరం న్యూస్
సంగారెడ్డి జిల్లా కేంద్రం నుండి ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లో ఠాగూర్ ఆడిటోరియంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభకు సంగారెడ్డి జిల్లా మాదిగ మేధావి ప్రతినిధులు హైదరాబాద్ తరలి వెళ్లారు ఎన్నో సంవత్సరాలుగా వర్గీకరణ పేరుతో కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు గత సంవత్సరం ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరించి అందరికీ సమన్యాయం చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉందని సుప్రీంకోర్టు కరాఖండితంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తప్పనిసరిగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరించి అంటరాని వారిలోనే మరింతగా వెనుకబడిన అతిపెద్ద జనాభా గల సమూహమైన మాదిగలు సామాజిక న్యాయం కోసం తమ గొంతు వినిపించడం కోసం ఉద్యమానికి నడుం బిగించారు. అయినను ప్రభుత్వము ఇంకా ఆలస్యం చేయడము తగదు అందువలన మాదిగ జాతి బుద్ధి జీవులు సంఘీభావ సభకు భారీ సంఖ్యలో హైదరాబాద్ తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల నర్సింలు మాదిగ రాష్ట్ర నాయకులు కుర్రి చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ స్వామినాథ్ డాక్టర్ మారుతి మాదిగ వరప్రసాద్ మాదిగ అనిల్ మాదిగ శ్రవణ్ కుమార్ దుర్గయ్య , చంద్రయ్య రాములు , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు

నల్లగొండ, జనవరి 11 అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫీయా నుంచి అక్రమ వసూళ్లు, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# బీజేపీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు గా చిల్ల శ్రావణ్ నియామకం



చొప్పదండి /కరీంనగర్, జనవరి 11 (అక్షరం న్యూస్ )

భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు గా ఛిల్ల శ్రావణ్ నియామకం అయినారు. శనివారం రోజున కరీంనగర్ జిల్లా బీజేపి పార్టీ కార్యాలయం లో కరీంనగర్ జిల్లా మండల అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ కే.వేంకటేశ్వర రావు ఆద్వర్యంలో ఎంపిక నిర్వచించారు.ఇందులో భాగంగా చొప్పదండి పట్టణ అధ్యక్షుడుగా చిల్ల శ్రవణ్ కుమార్ ని ఎంపికఈ సందర్బంగా నూతనంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు గా నియామకం అయిన చిల్ల శ్రావణ్ మాట్లాడుతూ తన నియామకం కి కృషి చేసిన సహకరించిన కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రివర్యులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల పవన్ , నాగేశ్వర్ రెడ్డి,బాస సత్యనారాయణ , కొమల ఆంజనేయులు , ఓదేల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్, మాడ వెంకట్ రెడ్డి గారి, లక్ష్మీ నారాయణ కి,జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం కి, గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి , సొల్లు అజయవర్మ, ఎలేటి చంద్రారెడ్డి,గుంటుక శంకర్ , బోడ భాస్కర్ రెడ్డి, మచ్చ బాలరాజు, విలసాగరం రామచంద్రం, అరికాంతపు అనిల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# హోరాహోరీగాసాగుతున్న పటేల్ యూత్ ఫోర్స్ క్రికెట్ మ్యాచ్ లు

**ముఖ్య అతిధిగా హాజరు అయి టాస్ వేసి మ్యాచ్ ని ప్రారంభించిన డాక్టర్ రాజ్ కుమార్**



కరీంనగర్ జనవరి 11 (అక్షరం న్యూస్ )

గత రెండు రోజులుగా కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో పటేల్ జర్నలిజం ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సీజన్ 2 క్రికెట్ లీగ్ హోరాహోరీగా సాగుతుంది. మరోసారి పటేల్స్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఇరు జట్ల కూ టాస్ వేసి మ్యాచ్ ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురమల్ల శీనివాస్ , పటేల్స్ జర్నలిజం ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పంటల పండుగ. రైతన్నల పండుగ



షేక్ అబ్దుల్ బాసిత్, మోడ్రన్ ఇఖ్రా స్కూల్.

భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 11/ అక్షరం న్యూస్: –

సంక్రాంతి పంటల పండుగ అని, ఇది కులమతాలకు అతీతంగా రైతన్నలకు సంఘిభావం తెలుపుతూ అందరు జరుపుకోవలసిన పండుగ అని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. కొత్తగూడెం మునిసిపాలిటీ లోని 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడి ఇంటికి తెచ్చుకుని కొత్త ఆశలు, ఆశయాలతో నూతన జీవితానికి నాంది పలుకుతూ రైతన్నలు జరుపుకునే పండుగ సంక్రాంతి అని ఇది కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకొవలసిన పండుగ అని అన్నారు. మనందరికీ అన్నం పెట్టే రైతన్నను మనమందరం గౌరవించాలని, ప్రతి విషయం లోనూ వారికి పెద్ద పీట వేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల మీద చేసిన ప్రసంగాలు, ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, ఉపాద్యాయులు సరస్వతి, శిరీషా, లక్ష్మీ ప్రసన్న, సల్మా , అనితా, నుసరత్, ఖాజా, విజయలక్ష్మీ, నీలా , లతీఫా తదితరులు పాల్గొన్నారు.

# అయిదు వ్యవసాయ మోటార్లు ఎత్తుకెళ్లిన దొంగలు



చొప్పదండి/ కరీంనగర్,జనవరి 11 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చొప్పదండి గ్రామ శివారులో చొప్పదండి నుండి ఆర్నకొండ వరకు ఎస్సారేస్పీ మెయిన్ కెనాల్ వెంట కరెంట్ మోటార్లు పెట్టుకొని వ్యవసాయం చేసుకుంటున్న అయిదుగురు రైతుల కరెంట్ మోటర్లను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించి 65,000 రూపాయల విలువ గల కరెంట్ మోటర్లను దొంగలించుకుపోయారని శనివారం జనవరి పదకొండవ తేదీన రైతు బండారి శ్రీనివాస్ పిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష ఒక ప్రకటనలో తేలిపారు.

# అజాగ్రత్తగా ట్రాక్టర్ నడిపిన ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు



చొప్పదండి/ కరీంనగర్, జనవరి 11 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం జనవరి పదవ తేదీన ఉదయము 10 గంటల ముప్పై నిముషాలకు భూపాలపట్నం నుండీ చొప్పదండి కి ఇసుక లోడ్తో వస్తున్న ట్రాక్టర్ నం టీఎస్ 22 టీఏ 0907 ట్రాక్టర్ డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి చొప్పదండి పట్టణానికి చెందిన చిలుకునూరి లక్ష్మీరాజం ఇంటి ప్రహరీ గోడను, ఇంటి గోడను గుద్ది సుమారు 1,50,000 రూపాయలు వరకు నష్టం కలిగించిన ట్రాక్టర్ డ్రైవర్ ఆవుల రమేష్ పై కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష తేలిపారు.

# చొప్పదండి మండల బిజెపి అధ్యక్షులుగా మొగిలి మహేష్



చొప్పదండి /కరీంనగర్, జనవరి 11 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా మండలంలోని అర్నకొండ గ్రామానికి చెందిన మొగిలి మహేష్ ను నియమించినారు. బిజెపి పార్టీ కరీంనగర్ జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు శనివారం నియామకపు, ఉత్తర్వులు జారీ చేసినారు.మహేష్ ఇప్పటివరకు, ఆర్నకొండ శక్తి కేంద్ర ఇన్చార్జిగా, బిజెపి మండల యువమోర్చా అధ్యక్షులుగా పనిచేసి, పార్టీలో క్రియాశీలకంగా బిజెపి బలోపేతానికి కృషి చేశారు.

ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ చొప్పదండి మండలంలో, బిజెపిని మరింత బలోపేతం చేసి అందరినీ, కలుపుకొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో,పార్టీ గెలుపు నకు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన, కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు, బిజెపి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, త్రీ మెన్ కమిటీ సభ్యులు బాస సత్యనారాయణ, కన్నబోయిన ఓదెలు, కోమల్ల ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి లు బత్తుల లక్ష్మీనారాయణ, మంద వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, మేకల ప్రభాకర్ యాదవ్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# క్షతగాత్రులనుఆసుపత్రికితరలించినకాంగ్రె స్ పార్టీమండలఅధ్యక్షుడు: కె సాయిబాబా



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/జనవరి 11/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని లక్ష్మాపూర్ గ్రామం వద్ద శనివారం జరి గిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన హాజీ పూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా అంబులెన్స్ కు సమాచారం అందించి ఆసుపత్రికి తరలించి మానవ త్వాన్ని చాటుకున్నారు అనంతరం ప్రభు త్వ ఆసుపత్రి డాక్టర్ డిల్లేష్ తో క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఆ యన వెంట కాంగ్రెస్ పార్టీనాయకులు కార్య కర్తలు ఉన్నారు

# నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన

- పలు నమూనాలు పరిశీలించిన సిఎం
- ఉస్మానియాపై అధికారులతో సమీక్ష
- కార్పోరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం



హైదరాబాద్,జనవరి11((అక్షరం న్యూస్ )

ఇఇఇఇ ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో బర్త్‌డే పార్టీ

రోగుల ఇక్కట్లు పట్టించుకోని సిబ్బంది

వైద్య సిబ్బంది తీరుతో మండిపడ్డ రోగులు, బంధువులు

నిజామాబాద్,జనవరి11(అక్షరం న్యూస్ )

ఆస్పత్రిలో రోగుల బాగోగులు చూడాల్సిన వైద్య సిబ్బంది బర్త్‌డే పార్టీల పేరుతో విధులు మరిచారు. దీంతో రోగులు నిలదీయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఆస్పత్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. విధులు మరచి వినోదాల్లో మునిగి తేలిన ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తీరుపై రోగులు, బంధువులు దుమ్మెత్తి పోస్తున్నారు. రోగులను గాలికొదిలేసి జన్మదిన వేడుకలు చేసుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రినే ఏకంగా ఫంక్షన్ హాల్‌గా మార్చేసిన అధికారి తీరును నిరసిస్తూ ఆస్పత్రి ఎదుటే పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌పై రోగులు మండిపడ్డారు. ప్రతిమారాజ్ తన ఛాంబర్‌ను ప్రైవేట్ ఫంక్షన్ హాలుగా మార్చేసి బర్త్ డే వేడుకలు నిర్వహించారని రోగులు ఆరోపిస్తున్నారు.

స్పత్రి సిబ్బంది మొత్తం ఒకే చోట చేరి వేడుకలు చేసుకుని సంబరాల్లో మునిగితేలారు. అయితే అదే సమయంలో ఆస్పత్రి సిబ్బంది తీరుతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్ష్మి అనే మహిళలకు ఫిట్స్ రావడంతో కుటుంబసభ్యులు ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.

# గాజుల నందన్ స్మారక ముగ్గుల పోటీలు

శంకరపట్నం/కరీంనగర్/జనవరి 11/అక్షరం న్యూస్..

శంకరపట్నం మండలం కేశవపట్నం శ్రీ వేణుగోపాలస్వామి నిర్మాణ ఆలయ ప్రాంగణం,నూతన గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం ఉదయం 11:00 గంటలకు సంక్రాంతి పర్వదినం సందర్భంగా గాజుల నందన్ అలియాస్ చోటు స్మారక ముగ్గుల పోటీలు మహిళలకు, యువతులకు నిర్వహిస్తున్నట్లు గాజుల రమాదేవి-శ్రీనివాస్ దంపతులు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో మండల పరిధిలోని మహిళలు అందరూ ఆహ్వానితులే అని తెలిపారు. ఈ స్మారక ముగ్గుల పోటీలో ప్రధమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళలకు, యువతికి కాంటెస్ట్ బహుమతి ప్రధానం చేస్తామన్నారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609